పెద్దకథ

పాలెంలో ప్రజలంతా నేడు పూర్తి హక్కుదారుగా వున్నారు. జమీందారు విఠల్ బాబు కాలంనుండీ ప్రజలలో అల్లుకుంటున్న పులు తీర్చడానికి నేను గిరిపాలెం పేంచే నుకట.

హరిపురం జమీందారంటే ప్రజలకు తగని నమ్మకం. గౌరవమూ వున్నవి. కొదా ... ప్రేమ, దయాదాక్షిణ్యాలు మూర్తీభవించిన వ్యక్తంటే జమీందారేనని, లోపలా ప్రజలనుకునే ఆయన కొంచెం కూడా హిందూ రేడనీ ప్రజలందరి నమ్మకమూను. ఏదో పూర్వ పుణ్యవిశేషంవలన ప్రస్తుతకాలంలోకూడా ఈలాటి దయారసపూర్ణుడిని బడయగలిగామనీ, ఆయన పరిపాలనలో రామరాజ్యమేననీ ఆ జమీందారీ ప్రజలంతా విశ్వసిస్తుంటారు.

సంవత్సరమి 7, 8 మాసాలుగా గిరిపాలెంలో ఏవో కొన్ని పార్టీలు, కక్షలేర్పడి గ్రామంలో తక్కువ కులస్తులు, ముఖ్యంగా పీడితులకి చెందిన ప్రజలంతా ఒకటి, కుటుంబాలవారు ఏకటి అయి, ఒకరితో ఒకరు నిత్యమూ పోట్లాడుకుంటూ అంతకూ గ్రామంలో ఆశాంతిని రగుల్కొల్పుతూ కక్షలు కొంచెం ప్రజలంకాగానే పెద్ద మనుష్యులంతా కలసి, జమీందారి నొకవారి విచ్చేయమని, తమ తగవు సరియైన తీర్పు చెప్పవలసినదని అర్థి పెట్టుకొన్నారు.

జమీందారు విఠల్ బాబు ప్రజల స్తుతి పాత్రుడు అర్హుడే. నిజంగానే అతడు సరళ స్వభావుడు; నిగర్వి. జమీందారీ అంటే పేదప్రజలపొత్తని, తాను ప్రజల సాధక బాధకములను గుర్తించవలసిన ఒక ప్రతినిధినని అతని మనస్సులో నాటుకుపోయింది. అందుచేతనే అతని జమీందారీలోని ప్రజలు కష్టపడుతున్నా నివేదించుకోవడం యిష్టముండదు అతనికి. కక్షతో ఏ ప్రజలు కష్టంలోవున్నా స్వయంగా పెద్దవారి మంచిచెడ్డలు చూసి, వీలైనంత సమాధానం చేస్తూంటాడు వారికి; ప్రజలకు అతనిపై భక్తి గౌరవాలున్నా, భయంమాత్రం లేదు. అందుచేత నే ఎవరి ఆదరవచ్చినా, సంశయములేకుండా అడుగుతారు. జమీందారుతో.

ప్రజలు యీ తగవులు మన జమీందారుని కోరడం యిదివరకు మూడు సార్లయినది. కాని ఆక్కడికి వెళ్ళడానికి జమీందారుకాలం కాలేదు. విఠల్ బాబు నడి వయస్సు వున్నా అయిదారు సంవత్సరాలనుండీ అస్వస్థతగా వుంటూంది. ఏదో మామూలైన వుబ్బసవ్యాధి అతనిని బాధిస్తూంది. గిరిపాలెం ప్రజల తగవు శరీర రుగ్మతచేతనే గిరిపాలెం వెళ్ళలేక పోతున్నాడు. విఠల్ బాబు జమీందారుగా వుండబోతున్నాడు.

ఆ రోజు గిరిపాలెం మొట్టమొదటి సారి ఆయన వెళ్ళి తగవులు తీర్చవలసిన దిగా ఆర్జీ పెట్టుకొన్నారు.

జమీందారు విఠల్ బాబు ప్రజల స్తుతి పాత్రుడు అర్హుడే. నిజంగానే అతడు సరళ స్వభావుడు; నిగర్వి. జమీందారీ అంటే పేదప్రజలపొత్తని, తాను ప్రజల సాధక బాధకములను గుర్తించవలసిన ఒక ప్రతినిధినని అతని మనస్సులో నాటుకుపోయింది. అందుచేతనే అతని జమీందారీలోని ప్రజలు కష్టపడుతున్నా నివేదించుకోవడం యిష్టముండదు అతనికి. కక్షతో ఏ ప్రజలు కష్టంలోవున్నా స్వయంగా పెద్దవారి మంచిచెడ్డలు చూసి, వీలైనంత సమాధానం చేస్తూంటాడు వారికి; ప్రజలకు అతనిపై భక్తి గౌరవాలున్నా, భయంమాత్రం లేదు. అందుచేత నే ఎవరి ఆదరవచ్చినా, సంశయములేకుండా అడుగుతారు. జమీందారుతో.

ప్రజలు యీ తగవులు మన జమీందారుని కోరడం యిదివరకు మూడు సార్లయినది. కాని ఆక్కడికి వెళ్ళడానికి జమీందారుకాలం కాలేదు. విఠల్ బాబు నడి వయస్సు వున్నా అయిదారు సంవత్సరాలనుండీ అస్వస్థతగా వుంటూంది. ఏదో మామూలైన వుబ్బసవ్యాధి అతనిని బాధిస్తూంది. గిరిపాలెం ప్రజల తగవు శరీర రుగ్మతచేతనే గిరిపాలెం వెళ్ళలేక పోతున్నాడు. విఠల్ బాబు జమీందారుగా వుండబోతున్నాడు.

ఆ రోజు గిరిపాలెం మొట్టమొదటి సారి ఆయన వెళ్ళి తగవులు తీర్చవలసిన దిగా ఆర్జీ పెట్టుకొన్నారు.

హరిదాసి ★

రచన "శ్రీ"

చెప్పుకుంటారు....కాని, అయిదారు సంవత్సరాల క్రిందట వూరిలోని కొందరు ధనికులకు కాశీమాత స్వప్నంలో కనుపించి, 'నన్నీపాడు స్థితిలో వుంచారు కనుక మీయింట దరిద్ర దేవత నృత్యం చేస్తుంది' అని చెప్పిందట అంతట వారు భయపడి, కొంత ధనం పోగు జేసి, దేవాలయాన్ని బాగుచేయించి, ఆలయపు పూజారిగా యెవరిని నియమించాలి? అని ఆలోచిస్తున్న సమయంలో దేవాలయపు ధర్మకర్తగారైన రామనాథంగారికి కాశీమాత స్వప్నంలో కనుపించి "ఈ దినం దేవాలయ సింహద్వారంవద్ద పూవు లమ్ముకుంటున్న స్త్రీని నాకు పూజారిణిగా నియమించాలి" అని ఆజ్ఞ పంచిందట. ఇలా జరిపించడం పూర్తి చాలా మందికి యిష్టం లేకపోయినా, అది కేవలం కాశీమాత ఆజ్ఞ అనే నమ్మకంతో తప్పకుండా నెరవేర్చవలసి వచ్చినది.

"ఆ అమ్మాయి యెవరో, యెక్కడనుంచి వచ్చినదో యేమైనా తెలుసా?" అన్నాడు జమీందారు.

"ఆ విషయం తెలుసుకునేందుకు చాలా ప్రయత్నించారు. కాని, యేమీ తెలుసుకోలేదు."

"ఎందుచేత?"

"ఆమె నెన్ని ప్రశ్నలు అడిగినా తగిన జవాబు లివ్వలేదు. పైగా తన విషయమై తెలుసుకునేందుకు యెవ్వరికీ కుతూహలం వుండ నవసరం లేదన్నది."

"అయితే ఆమెను గూర్చి వీకేమీ తెలియదా?" అన్నాడు జమీందారు నిరాశను కనుపరుస్తూ.

"ఎక్కువ తెలీనట్లే. ఆమెపేరు మాత్రం "హరిదాసి" అని చెప్పింది"

"అయితే ఆమె విషయం నీ కింకేమీ తెలియదన్న మాట" అన్నాడు జమీందారు మళ్లీ.

"లేదు ఆమె పూర్వ చరిత్ర విషయమై యెవ్వరూ యేమీ తెలుసుకోలేదు. అలా తెలుసుకునేందుకు అవకాశ మీయలేదామె. చూడడానికామె విదవరాలుగా కనుపిస్తుంది. ఆమె యీ పురవాసిని కూడా కాదని నా అభిప్రాయం."

"పూజారిణిగా వుండడాని కామె యెటి అభ్యంతరము చెప్పలేదా?"

"లేదు. చాలా సంతోషంతో అంగీకరించింది కూడా. కాని స్త్రీని అర్చనకై నియమించడం అలవాటు లేకపోతేనేమి, ఆమె విధవరాలనిపించడంచేతను, ఆమె యే ఊరో యెక్కడనుండి వచ్చినదో తెలియకపోవడం చేతను, ఆలయపు సర్వ సంపదలతో గుడి తాళములను యిచ్చి ఆమెను పూజారిణిగా చేయడానికి యెంతోమంది జంకారు. కాని, అది కేవలందుర్గాదేవి ఆజ్ఞ అనడంచేత అలా చేయక తప్పిందికాదు.

"ఆమె కులమేదో తెలుసా?" అన్నాడు జమీందారు ఆలోచిస్తూ.

"అది కూడా స్పష్టంగా తెలియదు. అదే యిప్పుడు ముప్పుతెచ్చి పెడింది. కాని దేవదాసులనుబట్టి ఆమె బ్రాహ్మణ వితంతువుగా కనుపిస్తుంది. కాని ఆమెకు వివాహమయిందో లేదో కూడా యెవరికీ తెలియదు. కులమేమిటని అడిగితే "నాకు కులములేదు" అని జవాబు చెప్పింది"

"సరే తరువాత జరిగిన సంగతి చెప్పు"

"ఆమె పూజారిణిగావుండి రిమారమి 4 సంవత్సరాలు కావచ్చింది. మొదట 2 సంవత్సరాలు ఆమె ఆలయ నిర్వహణ అందరికీ సంతోషకరంగానేవున్నది. కాని, క్రిందటి సంవత్సరం యీ ప్రాంతంలో వంటలు పూర్తిగా పోయినవి. ఏటి వొడ్డున వల్లపు తోటల్లో కూడా ఒక ధాన్యపు గింజయినా పండలేదు. ధనికవర్గాలవారు తాము నష్టపోయామని, విచారించారుగాని, తగినదయతో యెక్కువ ఖరీదులకు ధాన్యం సేకరించుకున్నారు. కాని బీదప్రజలకు గాటమైన కరువు పెట్టింది. మాలగూడెంవారు, మరికొందరు యితరజాతులు బీదప్రజలు, ధనికుల తోటలను దున్ని, ప్రతికేవారే వంటలు వండని ఆ సమయంలో కూడా యెప్పటివలె శిస్తులు కట్టవలసినదని భూస్వాములు రైతుల నల్లరి పెట్టారు. ఈ యేటికి కట్టలేమని, మరు సంవత్సరం వంటలు వండితే 2 సంవత్సరాల శిస్తు కలిపి చెల్లించుకుంటామని ఖరీమాలు కున్నారు రైతులంతా. కాని అలా వీలులేదన్నారు భూస్వాములు. రైతులంతా ఆ నాటికి తిండికి కూడా లేక మాడిపోతున్నారు. హరిదాసి వారి పక్షం వహించి, యీ యేటికి వీరిని వదిలిపెట్టండి. వచ్చే సంవత్సరం వీరు శిస్తు పూర్తిగా చెల్లించేందుకు నేను జవాబుదారీ వుంటాను అని ప్రార్థించింది. అందుకు కూడా అంగీకరించలేదు ఈ భూస్వాములంతా. అంతట, ఆమె సర్వ ది నాల్లో బీదప్రజలకు సంతర్పణలకై ఖర్చు చేయడానికి ఆలయపు ఆదికార్లు నియమించిన ధనం ఆదికార్లకు తెలియకుండా రైతులకై వినియోగించింది. తదుపరి యీ విషయాన్ని ఆలయపు అధికార్లు తెలుసుకొని, "ఆలా ఖర్చు చేయడానికి వీలులేదని"వి వారించారు. కాని ఆమె వారిని లెక్కచేయలేదు. ఇప్పటికీ ఆలయపు సొమ్ముతో, ఆబీద ప్రజలను పోషిస్తూంది. ఆమె యిప్పుడు బీద ప్రజలు, ముఖ్యంగా మాలగూడెం వారంతా ఆమె పక్షం. దబ్బున్నవారంతా ఆమెకు ప్రతిపక్షం. ఆమె ప్రవర్తన సవ్యంగా లేదని మీచేత చెప్పించాలని వీరంతా మిమ్మల్ని రప్పించారు" అని ముగించాడు గోపీ.

జమీందారు దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు.

"ఏమి టాలో చిన్తున్నారు విఠల్ బాబూ?"

"ఏమీ లేదు ఆమెతో నీకేమైనా పరిచయమున్నదా?"

"లేదు ఆమెతో నే నెన్నడూ మాట్లాడనైనా లేదు."

"అయితే, ఆమె విషయమై నీ అభిప్రాయ మేమిటి గోపీ?"

"నా అభిప్రాయమా? నా దృష్టిలో ఆమె ఏమీ తప్పుచేసినట్లు అనిపించలేదు. ఆమె ఖర్చుచేసిన డబ్బు ఎలాగా బీద ప్రజల కొరకే ఖర్చు చేయడమైనది. కాని యీ ధనిక జాతికి జాత్యభిమాన మెక్కువ అంటరాని వాళ్ళంటే కొంచెం కూడా సహించరు." అన్నాడు తృప్త స్వరంతో

"అహా! మొత్తంమీద యిది చాల చిత్రమైన కథ. ఇటువంటి సంఘటన నే నెన్నడూ వినలేదు."

"ప్రపంచంలో ఎన్నో వినని, అనుకోని సంఘటనలు జరుగుతూ వుంటవి. ఆ సంఘటనలన్నీ నిత్యమూ జరిగే సంఘటనలన్నీ ఎప్పుడో వొకప్పుడు అనుకోనివే" అన్నాడు గోపీ నవ్వుతూ.

"నిజమే....." అని తల వంకించాడు విఠల్ బాబు అతని విశాలమైన నుదురు కొంచెం ముడుతలువడింది. ఈ విచిత్ర సంఘటన అతనిలో యెలాటి భావాలు రేకెత్తించినదో!

"చాలా రాత్రయినట్లుంది. నాకు సెలవా?" అన్నాడు గోపీ. విఠల్ బాబు పులికిస్తూ పడి "అవును చాలా రాత్రయింది. పాపం నీకు చాలా శ్రమనిచ్చాను" అన్నాడు.

"లేదు శ్రమ యింతమాత్రమూ లేదు. మరి నేను వెళతాను"—"సరే.

రేపు కలుసుకుందాం, ఉదయం 8 గంటలకు మాత్రం పూర్తిగా తగవు విషయమై అర్జీ వినిపిద్దామనుకుంటా ఇప్పుడు కలిసి వీర్పాటు చేయండి"

"అలాగే" అని నమస్కరించి వెళ్ళిపోయాడు గోపీ.

అప్పటికి రాత్రి 10 గంటలవుతుంది. కిటికీ సందుల్లోనుంచి వెన్నెల లోపల పడుతూంది. పడ్డాకాపుద్ద రామన్న పనుకుపాట్లుపడుతూ కూర్చున్నాడు. తైర్రివరు వీధి వసారాలో గురకలు పెడుతున్నారు. విఠల్ బాబు దీపంతగ్గించి కిటికీదగ్గర నిల్చుని మైదానాన్ని నిర్జన వాతావరణాన్ని చూస్తూ నిల్చున్నాడు. ఆకాశంలో చంద్రుడు ఉజ్వలంగా వెలుగుతున్నాడు. గాలికిరాలే ఆకుల టపటప శబ్దం, తైర్రివరు గురకలు, ఆగంభీర శబ్దాన్ని భేదిస్తున్నాయి. బంగళాకుచుట్టూ దట్టంగా అల్లుకొన్న చెట్లకు దూరంగా పొలాలు, పల్చిమంగా చిన్నదీ, తప్ప ఇంకేమీ లేవు. ప్రశాంతంగా పూర్తికి దూరంగావున్న యీ చిన్నబంగాళా విఠల్ బాబుకు హరిపురంలో వున్న తన దివ్యభవనం కన్న యెంతోనచ్చింది. అతడక్కడా యెంత సేపు నిల్చున్నాడో, యేమిటాలోచిస్తున్నాడో, తెలియదు. కాని, అతని గంభీరమైన నుదురుమాత్రం రకరకాల భావాలతో ముడుతలు పడుతుందని దూరంనుండి తొంగి చూసే చంద్రునికి తెలుసు.

విఠల్ బాబు ఒడ్డూ పొడుగైన మనిషి. చూడడానికి గంభీరంగా- మంచి బలిష్ఠంగా కనుపిస్తాడు. కాని యీ మధ్య వ్యాపించిన శరీర రుగ్మతవల్ల అతని ముఖం కొంచెం దించుకు పోయింది.

అయినా ఆయన కళ్ళల్లో కార్యదీక్ష వుట్టి పడుతూ వుంటుంది. సాధారణంగా చిన్న చిన్న విషయాలను మనసుకు పట్టించుకునే స్వభావం కాదతనిది. అయినా యీ నాడతడెందు కంతగా ఆలోచిస్తున్నాడో, యెవరి గురించి ఆలోచిస్తున్నాడో తెలియదు.

మరునాటి ప్రొద్దున్న కిటికీ చువ్వలగుండా ఉషః కాంతుని వేడి కిరణాలు ముఖంమీద పడగానే విఠల్ బాబుకు తెలివి వచ్చింది. మెల్లగా వొళ్లు విరుచుకుంటూ లేచి కాలకృత్యాలు తీర్చుకునే సరికి 7 గంటలయింది. ఇంతలో రామన్న వచ్చి ఎవరో అడమనిషి తమ దర్శనం కావాలంటూ వచ్చింది అన్నాడు.

"ఎవరూ! అడమనిషా! ఎంతసేపయింది వచ్చి?"

"పీకట్నే వచ్చింది. తమరింకా లేవలేదని కూర్చుంది"

"ఆమె వెంట యింకెవరైనా వచ్చారా?"

"ఎవరో ఏదేళ్ళ రైతు కుర్రాడు లాంతరు పట్టుకొని వచ్చాడు"

"సరేరమ్మను" అన్నాడు. విఠల్ బాబు సోఫాలో కూర్చుంటూ.

రామన్న ఒక స్త్రీని వెంటబెట్టుకొని వచ్చాడు. ఆమెకు రమారమి 25 సంవత్సరము లుంటాయి. ఆమె అసలు చక్కని మనిషే అని చెప్పవచ్చు. కాని జీవితంలో కష్టాలెన్నిటినో నెట్టుకుంటూ రావడంవల్ల కుమ్కించి పోయినట్లయిం దామె దేహం. ముఖం కొంచెం పాలిపోయినట్లుంది. ఆమె వంటిని తెల్లని రవికె, ఒక శ్వేత వస్త్రము తప్ప యింకే కృత్రిమాభరణాలూ లేవు. కేశములు చిక్కువడి ముడిపెట్టబడి వున్నాయి.

ఆమె వస్తూనే వంగి నమస్కారంచేసి "నేను ఆలయపు పూజారిణిని. మీతో కొన్ని విషయాలు మనవి చేసుకోవాలని వచ్చాను" అన్నది.

"అవును. పాపం చాలా సేపయి వచ్చారట. నేను లేవడం ఆలస్యమయింది. రండి. కూర్చోండి" అన్నాడు జమీందారు.

"పర్వాలేదు" అంటూ ఆమె తలవుకు చేరబడి నిల్చునే "ఊళ్లో జరుగుతున్న విషయాలన్నీ విన్నారనుకుంటాను" అన్నది.

"విన్నాను. అన్నీ తెలిసినవి. కాని మీ గురించే యింకా కొంత తెలిసికోవాల్సి వుంది. మీ రనుమతిస్తే...."

"అనుమతి కేమీ లేదు. ఈ తగవు వరిష్కారం విషయమై అవసరమైనదంతా మీకు తెలుసననుకుంటాను. యింకా తెలుసుకోవలసినదేమైనా వుంటే అడగండి. చెపుతాను."

"మీ రీవూళ్ళో యెంతకాలమయి వుంటున్నారు?"

"రమారమి 5 సంవత్సరములు కావచ్చింది."

"పూజారిణిగా ఎంతకాలమయి వుంటున్నారు?

"4 సంవత్సరాలయింది."

"అదివరకు యేంచేస్తూ వుండేవారు?"

"దేవాలయపు గుమ్మంలో పూవు లమ్ముకుంటూవుండేదాన్ని."

"ఈ గ్రామం రాక పూర్వం మీ రెక్కడ వుండేవారు?"

"క్షమించాలి ఈ ప్రశ్న యిప్పటి వ్యవహారానికి అవసరం అనుకుంటాను" అన్నదామె తలవంచుతూ. ఆమె నిర్భయంగా చెప్పిన జవాబుకు జమీందారాశ్చర్యపోయాడు. "ఈమె కెంత ధైర్యం!" అనుకున్నాడు మనస్సులో.

"మీరు ప్రతి విషయం యిలా గుప్తపరచడంలో మీ అభిప్రాయమేమిటో తెలియడం లేదు."

"అవును. అది నాకు కూడా తెలియదు. కాని ఆ విషయాలు మీ కవసరమైనప్పుడు కూడా వాటిని తెలుసుకోవాలనే కుతూహలం మెండుకు మీకు?"

"నిజమే. కాని యిలా కప్పిపుచ్చడంలో మీ పూర్వచరిత్రలో యేదో నిగూఢ సత్యమున్నదని, దానిని వెలిబుచ్చడం వలన మీ కేదో భయంవలని కళంక మొకటి ఆరోపింపబడుతుందనీ ప్రజలు విశ్వసిస్తారు."

"కావచ్చు. అలా విశ్వసించడంలో సహజత్వం లేకపోలేదు. కాని, నా కేదో కళంకం వస్తుందన్నమాట పిల్ల. అయినా ప్రజలు నన్నలా అనుకుంటున్నారని నేను భయపడను" అన్నదామె కొంచెం గర్వంతో తలెత్తుతూ

విఠల్ బాబు ఒక్క నిముషం ఆమె కళ్లల్లోకి ప్రశ్నార్థంగా చూశాడు. ఆమె ముఖం తిప్పుకుంది

ఆమె విషయంలో ఆమె యింత గర్వపడడానికి, ప్రజల విషయంలో యింత నిర్భయత్వానికి కారణం కూడా అతడు సూహించలేక పోతున్నాడు. కొంతసేపు వారిద్దరూ మౌనంగా వూరుకున్నాక—

"మీ కులము;" అన్నాడు సంశయిస్తూ విఠల్ బాబు.

ఆమె నవ్వుతూ-"మీరు కూడ అడగాల్సి వచ్చింది యీ విషయమై; నేను బ్రాహ్మణిని. కాని జాతిని నిలుపుకునేందుకు చేసే పనులేమీ నేను చేయలేదు. నే నంటరానివారిని కూడా దూరంగా వుంచను" అంది.

ఆమె నవ్వు జమీందారుని వెక్కిరించి నట్లయింది. జమీందారూ బ్రాహ్మణుడే. ప్రజలనెంత ఆదరంతో చూసినా, యెన్ని సద్భావాలయనలో వున్నా జాత్యభిమానం ఆలయ నకు కూడా లేకపోలేదు. నిష్ఠాగరిష్ఠురాలై, సంప్రదాయాలను తూ. చా. తప్పకుండా పాలించే సద్బ్రాహ్మణ వంశంలో పుట్టడంచేత నేమో ఆయన కూడా ఇంతవరకూ సంప్రదాయాలను అనుసరిస్తూ వచ్చాడు. ఈ దినం హరిదాసి నవ్విన నవ్వు "నీకు కూడా జాత్యభిమానం వుందీ" అని ఆమె చెప్పి పొడిచిన ట్లయింది.

"అవును. మీరు మాలవాళ్ళ నందరినీ పోగుజేసి ధనికులమీదకు కత్తి కట్టిస్తున్నారని, ఇంకా ఆలయపు ఆదాయమంతా వారి క్రింద వ్యయపెడుతున్నారనీ తెలిసింది నిజమేనా?" అన్నాడు జమీందారు.

"ఆలయపు సొమ్ము ఖర్చు చేసినమాట వాస్తవమే. కాని, వారి నందరిని కలియగట్టి, ధనికులమీదికి యుద్ధానికి పెత్తన్నా నన్నమాట ఖద్దు అబద్ధం. నా ఉద్దేశ్యం అది ఎన్నటికీ కాదు. ప్రజలలో పార్టీలు, ధనిక, పేద, బ్రాహ్మణ, అబ్రాహ్మణ (విచక్షణ లుండరాదనే నా మతం. కాని బీదప్రజలకొరకే ఖర్చుచేయవియమించిన ధనాన్నే, బీదప్రజలకు ఖర్చు చేశాను. అది దైవం దృష్టిలో గాని, ప్రభువులైన మీ దృష్టిలో గాని నేర మవుతుందనుకోలేదు. కులాభిమానాలు పెచ్చుపెరగడంచేత అంటరానివాళ్ళను దూరంచేసి వంటలు వండకపోయినా 'శిస్తులు కట్టాలి; అందులో ఇప్పుడే కట్టాలి' అంటే వాళ్ళెలా చెల్లిస్తారు? అందుకని ఆలయపు సొమ్మును శిస్తులుక్రింద కట్టించేశాను. అది అందరి దృష్టిలో నేరమయినా, నేను మాత్రం నేరం అని ఒప్పుకోను. నాకు పేదవారు ఎవరయినా, ఒకటే అంటరానివారని వారి నెందుకు వేరుచేయాలి?"

"మీరు చెప్పిందంతా నిజమే. కాని సంప్రదాయానుసిద్ధంగా వస్తున్న జాతిమత విచక్షణ యిప్పు డొక్కసారిగా ఎలా పోతుంది?"

"మీరు పెద్దలు. ప్రభువులు. మీరు కూడా అలా అంటే ఎలాగ? ఒక్క సారిగా పోక పోవచ్చును కాని, ప్రజలలో ఒకరికై ఒకరికి సహకార ముండవద్దా? నాకు దనముండగానే యితరులను పట్టుకొని పీడించడమేనా?"

ఆమె ధోరణికి జమీందారు విస్తుపోయాడు. ఆమెలో వుద్రేకం మూర్తీభవించింది. కళ్లల్లో అరుణకాంతులు ప్రవహిస్తున్నాయి. ముఖమంతా కోపంతో జేవురించింది. కొంచెం సేపు యాక బాబుగారూ, నే నింక ఎక్కువేమీ చెప్పదల్చుకోలేదు. అంతా మీకే తెలుసు. కాని మిమ్మల్ని ఒక్కటి కోరాలని వచ్చాను మీ రొకసారి మాలగూడానికి దయచెయ్యండి. అప్పటి ప్రజల స్థితి చూస్తే మీకే అర్థమవుతుంది. ఆ మోర దృశ్యం మానవత్వం వున్నయే వ్యక్తికైనా కన్నీరు తెప్పించక మానదు."

జమీందారు కొంచెం సేపు ఆలోచించి, తలూపుతూ "సరే, అలానే వస్తాను. యిప్పటికి మీరు వెళ్ళవచ్చు" అన్నాడు. హరిదాసి-"మరి నే నెలవు తీసుకుంటాను" అని నమస్కరించి వెళ్ళిపోయింది. మరికొంత సేపటికి హరిదాసి మీద నేరారోపణ చేసిన పెద్దలంతా బంగళాలో చేరారు. వారంతా కూడా గోపీ చెప్పిన విషయాలే చిలవలు, వలవలు పెట్టి హరిదాసిమీద, యింకా ఆమె నడవడిని గురించి యే పే దో మో పు తూ చెప్పారు. జమీందారు వాటి నన్నిటిని సావధానంగా విని "సరే యిప్పటికి మీరు వెళ్ళండి. ఇంకా యీ విషయాలన్నీ విచారించవలసిందే నే నేమీ చెప్పలేను" అని వారి నందరినీ పంపివేశాడు. తరువాత హరిపురంలోని తన దివానును తనింకా కొన్ని దినములవరకు యీ గ్రామం విడిచి రాననీ, యింకా యిక్కడి వివారించవలసిన పనులు చాలా వున్నాయనీ, తాను వచ్చేవరకు అచ్చట వ్యవహారాలను జాగ్రత్తగా చూస్తుండమనీ వుత్తరం వ్రాసి పోస్టు చేయించాడు.

సాయంత్రం 5 గంటలయినట్లుంది జమీందారు దివాణంలో కూర్చుని యేదో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. 10 నిముషముల క్రిందటి గోపీ వచ్చాడన్న సంగతి అతడు గుర్తించనే లేదు. కొంతసేపటికి పులికిస్తూ ముఖంతిప్పి-"ఓహో! ఎంతసేపయింది వచ్చి?" అన్నాడు. కూడా లేవు. విఠల్ బాబు హరిదాసి కుటీరం చేరేసరికి చీకటిపడింది. తలుపు ఓరగా వేసి వుంది. జమీందారు నిశ్శబ్దంగా నడిచివచ్చి కిటికీలోంచి లోపలికి తొంగిచూశాడు. క్రిందిని ఒక తాటాకుల చాపవేసుకుని భాగవత గ్రంథం ముందు పెట్టుకుని నన్నవిరాగంతో చదువుకుంటూ దీపమె. చిన్న ముక్కాలిపీటమీద ఒక చిన్న ప్రమిదలో ఆముదపు దీపం వెలుగుతూంది. ఆమె శరీరమంతా ఒక శ్వేతవస్త్రం కప్పుకుంది. విడివడిన జుట్టు దాపమీదకు పడి వుంది. విఠల్ బాబు అలాగే ఆమెను కొంతసేపు నిష్ఠబ్ధుడై చూసి తలుపు దగ్గరకు వచ్చి "హరిదాసీ" అని పిలిచాడు.

"ఆ-ఎవరు? విఠల్ బాబూ?" అనుకుంటూ ఆమె బయటికి వచ్చింది.

"నా కంతా నెంతో త్వరగా గుర్తు పట్టినందేమి? నన్నింత పరిచయంగా పిలిచిందేం?" అనుకుని విస్తుపోతూ "ఆవి—అవును. నేనే" అన్నాడు. కంఠం సవరించుకుంటూ.

"పదండి పెదదాం మాలగూడానికి; వస్తారు కదూ" అన్నదామె.

"అవును. అందుకనే వచ్చాను అన్నాడు" విఠల్ బాబు.

"వెన్నెల 8 గంటవరకు రాదనుకుంటాను దారంతా చీకటిగా వుంటుంది. వుండండి. హరికేన్ లాంతరు వెలిగించుకు వస్తాను" అని లోపలికి వెళ్ళి, పుస్తకం మూసేసి, చిన్న హరికేన్ లాంతరు వెలిగించి, తలుపు దగ్గరగావేసి, తోవలకి వచ్చి "యిక పదండి" అన్నది ముందడుగు వేస్తూ.

(మిగతా 4 వ పేజీలో)



హోలీ పండుగనాడు శ్రీమతి ఇందిరా గాంధి హోం మంత్రి శ్రీ జి. బి. పంత్ ముఖానికి రంగు పూస్తున్న దృశ్యం, ఆమె ప్రక్కన నిలిచివున్న ప్రధాని నెహ్రూ పండుగ వేడుకలలో పాల్గొనడానికి తన గృహంవద్ద గుంపులు గుంపులుగా చేరిన జనసందోహాన్ని తిలకిస్తున్నారు

ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులకు

లిఫ్కోవారి ఆగస్టులు

ఆంధ్ర & మద్రాసు

కేంద్రీకరణం పద్ధతి ప్రకారమైన గవర్నమెంటు పరీక్షలలోను, ప్రైవేటు పరీక్షలలోను చాలా మంది విద్యార్థులు లిఫ్కో గ్రంథాలను ఉపయోగించి ఫలితాలు పొందినట్లు వార్తా పత్రికలు వ్రాస్తున్నారు.

ప్రియమైన ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులారా, మా 1956 గైడ్ పుస్తకాలను ఇంకను ఏవిధంగా అభివృద్ధి చేసుకుదానికి వీలున్నదో దయచేసి మాకు వ్రాయండి. లిఫ్కోవారు ఇప్పటికి కొన్ని కాలేజ్ గైడ్ పుస్తకాలను గూడ ప్రచురిస్తున్నారనే విషయం జ్ఞాపకం ఉంచుకోండి. 1956 జూన్/జులైలో మీరు ఇంటరు తరగతిలో చేరినప్పుడు వాటికోసం లిఫ్కోవారిని అడగండి.

మద్రాసు-17, లిఫ్కో పబ్లిషర్ కంపెనీ,
14-3-1955. ప్రచురణ కర్తలు.

జాక్

గ్రైప్ మిక్చర్

కెమిస్టు లందరివద్ద లభించును.

టెండరు నోటీసు

నీలువేసిన టెండర్లు యీ దిగువ నుదహరించిన పనికి గోదావరి హెడ్‌వర్క్స్ డివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారిచే ధవళేశ్వరములో వారి ఆఫీసులో 11-4-1955 తేదీన సాయంకాలము 4 గంటల వరకు తీసుకొనబడును.

పనిపేరు:—పీరవల్లిపాలెం గ్రామమునకు పరదదెబ్బ తగులకుండ రాతికట్టు వగైరా వేయుటకు.

కంట్రాక్టు:—32 (పారం)

కంట్రాక్టు డాక్యుమెంట్లు, ప్లానులు మొదలగునవి ఎగ్జిక్యూటివ్ యింజనీరువారి ఆఫీసు నుంచి 25-3-55 తేదీ నుంచి రూ 10-2-6 ఖరీదు ఇచ్చి పొందవచ్చును.

ధరావతు:—5,000 రూపాయలు.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
ధవళేశ్వరం సర్కిలు.

ఇదే



ప్రారంభ చిహ్నం...

మీ అట్టు రాలిపోవడం మొదలైనప్పుడు, మీరు వారే దిండుమీద వెంట్రుకలు మొదట కనిపించడమే గుర్తు.

ఏదోలేనని ఒక్క క్షణమైనా ఆశ్రద్ధ చేయవద్దు. వెంటనే తలారా స్నానం చేసి, అట్టు ఆరబెట్టుకొని, జబాకుసుమ్ వాడడం ప్రారంభించండి.

స్నానానికి ముందు అట్టు కుదుళ్లలోనూ పోయేటట్లు పరి విమిపాలైన జబాకుసుమ్ రుద్దుకోవాలి.

వెంటనే అట్టు రాలిపోవడం ఆగుతుంది. కాని, జబాకుసుమ్‌ను మాత్రం వాడుతూ వుండాలి.

ఇప్పుడే దాని సంగతి ఆలోచించండి

జబాకుసుమ్

మీ జుట్టుకు, మెదడుకు మంచిది

సి. కె. సేన్ & కం. లిమిటెడ్.

జబాకుసుమ్ హౌస్, 34, చిత్తరంజన్ ఎవెన్యూ, కలకత్తా-12.

CK. 1571

పండిత డి. గోపాలాచార్యులవారి

అరుణా

గర్భాశయ రోగనివారిణి

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మదరాసు-17.

గ్రహస్థితి: మేషంలో శుక్రుడు; మిథునంలో గురు, కేతువులు; తులలో శని; ధనుస్సులో రాహువు; మకరంలో శుక్రుడు; కుంభంలో బుధుడు; సూర్యుడు 14 వ తేదీ సాయంత్రం దాకా కుంభంలో, తరువాత మీనంలో; చంద్రుడు తుల, వృశ్చిక, ధనుర్మకరాలలో.

★ ★ ★ ★

అంగారకుడు 14, 15 తేదీలలో తర్వాత 16, 17 తేదీలలో పెరిగే సూచన ఉన్నవి.

★ ★ ★ ★

వేడుకనగవుల్లు, నూనె దరలు 17, 18, 19 తేదీలలో కొద్దిగా పెరుగుతుంది.

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

పైన పెట్టుకొన్న ప్రయత్నాలు చురుకుగాను, వ్యవస్థితంగాను నెరవేరుతవి. ఈ సమయంలో డబ్బు ఖర్చు చాలా యెక్కువగా అవుతుంది. గౌరవ మర్యాదలకు లోటు వుండదు అని కారుల ద్వారా నెరవేరవలసిన పనులు కొంత ఆలస్యంగా అనుకూల మయ్యేటట్లు కనబడుతుంది. ఈ వారం మీకు మీ ఆరోగ్యం గురించి, మీ పిల్లల ఆరోగ్యం గురించి బాగా జాగ్రత్తగా వుండాలి. చిక్కులలోకి లాగుతవనుకొన్న డబ్బు వ్యవహారాలు— అప్పులు ఖర్చిన. తెచ్చిన సందర్భాలలో— యిబ్బుటికి సౌమ్యంగానే గడచిపోతవి. వృత్తి, వుద్యోగాలలో ఆదాయంలో వృద్ధి కనబడదు గాని, హోదా పెరుగుతుంది. 14, 15, 16 తేదీలలో త్రిప్పుట; డబ్బుకు యిబ్బందులు; స్వజన విరోధం.

వృషభం : [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఇప్పుడ్లో యిది చాలావరకు మంచికాలమనే అనుకొనదగి వుంటుంది. లౌకిక వ్యవహారాలలో బాగా అనుకూలమైన మార్పులు వస్తవి. ఎవి మిది. రొమ్మిది వారాలనుంచి ఎటూ తేలకుండా వుండుతున్న వ్యవహారాలు కొన్ని యిప్పుడు సుముఖంగా పరిష్కారమవుతవి. ఈ అనుకూల వలితంగా స్థిరాస్తి, హోదా, ధనం పెరుగుతవి. బుద్ధి బలంతో, చదువు సామర్థ్యంతో విజయం సాధించగలుగుతారు, మీ దగ్గర ఆప్తుల ఆరోగ్యం సరిగా వుండక పోవడంవల్ల కుటుంబంలో తృప్తి, మనశ్శాంతి కనబడవు త్రిప్పుట యెక్కువ. వారం రెండవ భాగంలో బంధువుల వద్దనుంచి అశాంతి కరమైన వార్తలు తెలుస్తవి. వృత్తిలో వృద్ధికి దారి యేర్పడుతుంది. 16, 17 తేదీలలో ఆసౌఖ్య వంతమైన ప్రయాణాలు; కలహాలు; హోదాపోయి నష్టపడడం.

విజయ సింధూరము
స్త్రీల హిస్టీరియా వ్యాధులకు అమృతము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ. పేలూరు.

కాంతిగల అక్షరాలు తేలికగా వ్రాసేందుకు
కేమెల్ ఇంక్
కేమ్లి-సాల్ కలిగిన సిరా యిది యొక్కటే.
మడ్డీ పేరుట, గడ్డకటుట యిలాంటి చిక్కులు యిందులో లేవు. ఈ సిరా కేమ్లి-సాల్ తో క్రమపర్చుటే దీనికి కారణం.
Camel

ఒరిజినల్
వెజిటబుల్ హేరాయిల్
అందమైన కేశములకు అందరూ కోరే ఒక మహత్తరమైన తయారింపు
DAYA COSMETICS (INDIA) LTD. MADRAS-29

నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది మేహము, యక్కాశ, నిస్త్రుత్తువ, కిడ్నినష్టం, అతిమూత్రం హరించి బలమును సమకూర్చి స్త్రీలకు కలిగించును. 20 తులాల్ రూ. 3-4-0. పోస్టేజి అ 15.
వి. వి. ఫా. అండ్ కో., "ఆయుర్వేదసమాజం"
పేరిచర్ల : నెల్లూరుజిల్లా

బహిష్టు!
ఎంతకాలం నుంచి నిలిచి పోయి నా 'సమారి' (మాత్రలు) శీఘ్రంగా తిరిగి జారీచేయును. Plain రూ. 3/- Special రూ. 5/- Extra Special రూ. 8/- (వి. పి. అదనం)
Mrs. P. DEVEE, F. D. S. (M. A.), Calcutta-40.
ఈ క్రింద చిరునామాకు వ్రాయండి :
INDO MEDICAL SUPPLIES, 29, Vaidyanatha Mudali St., G.T., Madras.

తారాబలం-చంద్రబలం

1955 మార్చి 13 వ తేది ఆదివారంనుంచి మార్చి 19 వ తేది శనివారంవరకు

మిథునం : [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

సౌఖ్యంలేని కాలమే. అన్ని అవకాశాలు, హంగులు వుండి కూడా మీరు సుఖంగా కాలం గడపలేరు. మనశ్శాంతి పొందలేరు. ఇందుకు కారణం, ప్రతి సందర్భంలోను అతి మెత్తదనం చూపడం, మొగమాటాలకు లొంగడం అని మీరే తెలుసుకోవగలుగుతారు. ఈ వారం మీ వృత్తి, వుద్యోగాలలో మంచి వృద్ధి రాగల సూచన ఉన్నవి. కాని, పైఅడంబరానికి, హోదాకు తగినట్లుగా డబ్బు రాబడి పెరగదు చాలాకాలంగా పరిష్కారానికి రాకుండా వుంటున్న వ్యవహారాలు— స్థిరాస్తికి సంబంధించిన చిక్కులు ఇప్పుడు అనుకూలంగా పరిష్కారమౌతవి. శుభకార్య ప్రయత్నాలు నెరవేరే దారిజీ కనబడుతుంది. 16, 19 తేదీలలో వ్యవహార అనుకూలత; విషప్రాణులవల్ల బాధలు; ప్రయాణాలు.

కర్కాటకం : (పునర్వసు 4 పాదం పుష్యమి, ఆశ్లేష.)

మితిమీరిన డబ్బుఖర్చు, ఆప్తులవంటి వారితో విరోధాలు, అనారోగ్యం— యీ వారం మొదటి సగంలో బాధించినా రెండవ సగంలో తగ్గుదలకు వస్తవి. ఇతరుల అసంతృప్తి, వినుగు—వీటినుంచి విముక్తి యేర్పడుతుంది. స్థిరాస్తి చిక్కులు వదలిపోతవి. ఉద్యోగ, వ్యాపారాలలో క్రమ తగ్గి, అధికారం, హోదా పెరుగుతవి. కోరు వ్యవహారాలలో అనుకూల వాతావరణం యేర్పడుతుంది. కుటుంబంలో శుభ, సంతోష కార్యాలు నెరవేరుతవి. ఎంత ఆలాభావంగా కనబడినా, లాటరీవలె కనబడే సాహసాలలో దిగకద్దు. దొంగల బాధవంటి ఉపద్రవాలు తలయెత్తే సూచన ఉన్నవి. 13, 14, 15 తేదీలలో డబ్బు రాబడి, పుణ్య ప్రయాణాలు, కుటుంబంలో కొద్ది అశాంతి.

సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

మీ చేతిలోని రూపాయివి యితరుల చేతిలో పెట్టి వారి చేతినుంచి అణాకోసం యెదురు చూడడం చాలా బాధ కలిగిస్తుంది. ఈ వారం వ్యవహారాల దోరణి యేమీ బాగుండదు. ప్రతి పనీ అనుకూలంగా పూర్తి అయ్యేటట్లే కనబడుతూనే, చేతికి అందకుండాపోతవి. చిన్న ప్రయాణాలు యెక్కువ. ఇతరుల చేతినుంచి రావలసిన డబ్బు చేతికిరాదు. దీనినిగురించి వివాదాలకు, వ్యవహారాలకు దిగవలసిరావచ్చు. వృత్తి, వ్యాపారాలు పైకి అనుకూలంగా, ప్రోత్సాహకరంగా వున్నట్లే కనబడినా, వాస్తవంగా చేతికి అందే, లాభ వలితం తక్కువ. సంఘంలో గౌరవం లభిస్తుంది. 17, 18 తేదీలలో శుభ సంతోషకార్యాలు; గౌరవం; శుభ వార్తలు.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

కొన్ని విధాల దైవబలం అనుకూలంగా వున్న కాలమిది. కొందరు మీరు కోరకుండానే మీచిక్కులను తొలగించి మీకు సహాయం చేస్తారు. ఈ వారం, స్థిరాస్తి సంబంధమైన పేచీలు కొన్ని యేర్పడుతవి. కాని, అవి కొద్ది రోజులలోనే అనుకూలంగా పరిష్కార మవుతవి. ఇతరుల వ్యవహారదారాన్ని పైనవేసుకొని జయప్రదంగా పూర్తిచేస్తారు. కుటుంబంలో శుభకార్య ప్రయత్నాలకు ముందు కొన్ని ఆటంకాలు, కలహాలు యేర్పడినా, తొందరగానే, యీ చిక్కులు తీరి పనులు గట్టెక్కుతవి, వృత్తి, వ్యాపారాలలో కొద్దిరోజుల నుంచి మీదారి యేర్పడుతూ వస్తున్న ఆటంకాలు తొలగిపోతవి. ఆరోగ్యం కూడా బాగుంటుంది. 13, 14 తేదీలలో డబ్బు రాబడి, కలహాలు, గాయాలు తగలడం.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.]

ఈ వారం ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండడం అవసరం. ఆహార వ్యత్యాసంవల్ల అకస్మాత్తుగా అనారోగ్యం చేసే సూచన కనబడుతున్నది. కుటుంబంలో కూడా అసౌఖ్యం. అశాంతి తలయెత్తుతవి. డబ్బు రాబడి సాధారణంగా వుంటుంది; కాని, సర్దుబాటు చేయవలసిన మొత్తాలు యెక్కువగా ఉండడంవల్ల డబ్బుకు క్రమపడడం జరుగుతుంది, ఇతరులకు సహాయం చేయడం కోసం దేహశ్రమను, డబ్బు బాధాన్ని పైనవేసుకొంటారు. ఈ వారంలో మూరపు ప్రయాణాలు సాధ్యమైనంతవరకు తగ్గించండి. ఎట్టుదల వ్యవహారాలకు దిగవద్దు. వృత్తి, వుద్యోగాలలో యీ వారం రెండవ భాగంలో కొంత ప్రోత్సాహకరంగా కనబడుతుంది. 18, 19 తేదీలలో దైవకార్యాలు; కొద్ది అనారోగ్యం; బంధువుల రాకడ తాకిడి.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ.]

మీ శ్రమలోను, మీ డబ్బుతోను ఉపకారం పొందినవారు మీకు అవసరమైన సహాయం చేయకపోగా, వీలు దొరికినప్పుడల్లా మీకు కష్టం కలిగించడానికే ప్రయత్నిస్తూ వుంటారు కుటుంబంలోని చికాకులకు తోడు, అవసరానికి తగినట్లు డబ్బుచేతికి రాకపోవడమనే యిబ్బంది కూడా యేర్పడుతుంది. ఎనులు నెరవేరకపోయినా ప్రయాణాలు మాత్రం ఎక్కువగా చేయవలసివస్తుంది. స్థిరాస్తి సంబంధమైన లావాదేవీలలో కొత్త చిక్కులు యేర్పడుతవి. స్వజనంలోని కొందరితో తగాదాలు వస్తవి. వ్యాపార, వుద్యోగాలలో కొందరివల్ల యిబ్బందులు వస్తవి. పిల్లల వల్ల సంతోషం, సంతృప్తి లభిస్తవి. 14, 15, 16 తేదీలలో దూరప్రదేశాల నుంచి అనుకూల వార్తలు, శుభకార్యాలు, పెద్ద ఖర్చులు.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

గడచిన మూడు, నాలుగు వారాలకన్నా యీ వారం యోగదాయకంగా అనేక విధాల మేలు కలుగుతుంది. కొన్ని విషయాలలో నుంచి జయదుపదగలుగుతారు. స్థిరాస్తి సంబంధంలో చాలా కాలంనుంచి వుంటున్న చిక్కులు తీరిపోతవి వృత్తి, ఉద్యోగ విషయాలలో వచ్చిన ఆటంకాలు తొలగిపోతవి; కీర్తి, గౌరవాలు పెరుగుతవి. గతవారం అందుబాటులోకి వచ్చినట్లు కనబడిన శుభకార్య ప్రయత్నాలలో మాత్రం యీ వారం కొంత ఆలస్యం యేర్పడే సూచన ఉన్నవి. కోర్టుకచేరీ వ్యవహారాలలో యీ వారం బాగా జయప్రదంగా వుంటుంది ఆరోగ్యం గురించి హుషారుగా వుండడం అవసరం. 13, 14 తేదీలలో డబ్బురాబడి; అనుకూల వార్తలు; 15, 16 తేదీలలో అనాయం; పెద్ద ఖర్చులు.

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

చాలా కాలం నుంచి ముఖ్యమైన సమస్యలుగా వుంటున్న శుభ కార్యాల వంటి ఆలోచనలు నెరవేరుతవి. గౌరవం పెరుగుతుంది. ఆ సౌఖ్యం కూడా యెక్కువగా వుంటుంది. ఈ వారం రెండవ భాగంలో ఆడంబర కార్యాలకై డబ్బు యెక్కువగా ఖర్చు అవుతుంది. లౌకికవ్యవహారాలలో ప్రయత్నం, శ్రమలేకుండా మీ ఉద్దేశము ప్రకారం పరిష్కారాలు జరుగుతవి. తీర్థయాత్రా ప్రయాణాలు తృప్తిగా నెరవేరుతవి. వ్యాపార వుద్యోగాలలో అధికారం, ఆదాయం పెరుగుతవి. స్వస్థత, అనుకూల వాతావరణం యేర్పడుతవి. వారం మధ్యకాలములో పెపిలో బాధలు యేర్పడే సూచన ఉన్నవి. యంత్రాలయ స్థాపన వంటి పనులు యీ వారం నెరవేరుతవి. 17, 18 వ తేదీలలో విలువగల వస్తువులు పోవడం; త్రిప్పుట; కొద్ది అనారోగ్యం.

కుంభం : [ధనిష్ఠ 3, 4, పా. శతభిషం, పూ. భా. 1, 2, 3 పా.]

ఈ వారం మీకు బాగా విజయవంతంగానే గడుస్తుంది. చేపట్టిన ప్రతి ప్రయత్నమూ సులభంగా నెరవేరుతుంది. మాట విలువ, పలుకుబడి పెరుగుతుంది. మాట ప్రభావంలో గొప్ప గౌరవ స్థానం సంపాదించు కొనగలుగుతారు. ఈ వారం కొన్ని లౌకిక వ్యవహారాలలో పేచీలు పెనగులాటలు ఎక్కువయ్యే అవకాశాలు వున్నవి. ఈ సందర్భంలో మీ ధైర్యం, పట్టుదల మీకు జయాన్ని సంపాదించి పెట్టుతవి. కుటుంబంలో శుభకార్యాలు నెరవేరుతవి, స్థిరాస్తిని గురించి ఈ వారం కొంత డబ్బును ఖర్చు పెట్టవలసివుంటుంది. బాహాటాలు, విలువగల నగలు-వీటి విషయంలోకూడా దుబారా ఖర్చులు, శ్రమ ఏర్పడుతవి. ఉద్యోగ వ్యాపారాలలో కొంత తక్కువ. 13, 14 తేదీలలో తగాదాలు, ప్రయాణ అసౌఖ్యం.

మీనం : [పూర్వాభాద్ర నాలుగవ పాదం, ఉత్తరా భాద్ర రేవతి.]

ఈ వారం డబ్బుచిక్కు యెక్కువ అవుతుంది. ముందుగా తెలియని పెద్దమొత్తాలు కొన్ని వచ్చివడడంవల్ల వాటిని సర్దుబాటుచేసుకోడానికి క్రమపడవలసి వస్తుంది. ఈ సందర్భంలో యితరులవద్ద అప్పులు తేవడం కూడా జరుగుతుంది. ఒకస్నేహితుని సహాయంతో కొన్ని వ్యవహారపు యిబ్బందులను దాటుతారు. వారం చివరరోజులలో అకస్మాత్తుగా ఆనారోగ్యం బాధించుతుంది. వ్యాపారం, వుద్యోగాలలో పైఅడంబరానికి గౌరవానికి తగినంత నెమ్మది. సౌఖ్యంవుండవు స్థిరాస్తిసంబంధమైన చిక్కులు కొంతవరకు తగ్గుతవి. శుభప్రయోజనాలు నెరవేరుతవి, కాని, శ్రమ యెక్కువ. 14 వ తేదీనుంచి వారం ఆఖరుదాకా క్రమేపీ మంచికాలంగా కనబడుతుంది

శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147 మింట్‌స్ట్రీట్, మద్రాసు1.

రూపవాణి

ఫిల్ములలో కళ ప్రాధాన్యం

ఢిల్లీ ఫిలిం గోష్ఠిలో అచరేకర్ సూచన

చలనచిత్రాల తొలిరోజులలో 'కళాదర్శకత్వా'నికి ప్రాధాన్యం యించుమించుగా లేదనే చెప్పవచ్చు. ఆ రోజులలో దేహాలకు అవసరమైన దుస్తులకు, మేకప్ వస్తు సామగ్రికి నెంబర్లుండేవట. డైరెక్టర్లు ఒక పాత్రకు కావలసిన వేషం దుస్తులకు ఒక నెంబరును చెబితే ఆ దుస్తులు సమకూర్చబడేవి. ఒక సాదువు పాత్రకు లేదా ఒక రాజు పాత్రకు దుస్తులు కావాలంటే ఆ నెంబరు సూచిస్తే సరిపోతూ వుండేది.

చలనచిత్ర నిర్మాణంలో సాంకేతికంగా అభివృద్ధి ఏర్పడ్డకొలదీ ఈ పద్ధతులు మారుతూ వచ్చాయి. కళాదర్శకత్వాన్ని రెండు విభాగాలుగా విభజించవచ్చు. ఒకటి కథను పూర్తిగా ఆకళింపుచేసుకొని దృశ్యాలను ఏ విధంగా వుండవలసినదీ నిర్ణయించుకోవడం. రెండవది ఆ నిర్ణయాలను అమలు జరపడం.

వీటిని అమలు జరపడంలో కళాదర్శకుడు చూపే ప్రతిభవల్లనే వసలేని పెక్కు చిత్రాలు కాపాడబడ్డాయి.

చిత్రనిర్మాణం ముందుగా ఒక క్రమపద్ధతిని నిర్ణయించుకొని వుండకపోవడంవల్లను, నిర్మాత కళాదర్శకునికి దలానా సెట్టింగ్‌కు డిజైన్ కావాలని, ఫలానా దృశ్యానికి అలంకరణ సిద్ధం చెయ్యాలని తప్పితే ఆ దృశ్యం ఎందుకు అవసరమో, ఆ సందర్భమేదో వివరించకపోవడం వల్లను నిర్మాణం సందర్భంగా కళాదర్శకుడు ఎన్నో ప్రతిబంధకాలను ఎదుర్కొనవలసి వుంటాడు.

కళాదర్శకుడు వాస్తవికతనే దృష్టిలో పెట్టుకోవాలి. కొందరు ఆడంబరాట్టహాసాలకు ప్రాధాన్య మీయడంవల్ల వాస్తవికత దెబ్బతింటుంది.

మరొక విషయం. చిత్రాలకు అవసరమైన నదులు, కొండలు, వీధులు కల దృశ్యాలను నిర్మాతలు సర్వ సాధారణంగా స్టుడియోలలోనే నిర్మిస్తూ వుంటారు. మన దేశం ప్రకృతి సంపదకు నిలయం. ఇట్టి దృశ్యాలను నిర్మాతలు స్టుడియోలలో తయారు చెయ్యబూని అవాసకు పాల్పడడం కంటె అవి ఫున్నట్లోట్లకే వెళ్ళి షూటింగ్ జరపడం అత్యంత అభిలషణీయం కాగలదు. ఈ విధానం వల్ల యాత్రికులు ఆ సుందర స్థలాలను సందర్శించ గోరడం ఒక ఆకర్షణ. తద్వారా రాబడికి అవకాశం వుంటుంది.

సైనిక, నౌకా, వైమానిక దళాలకు సంబంధించిన దృశ్యాలు కూడా కొన్ని చిత్రాలలో వుండవచ్చు. ఇట్టి దృశ్యాల నిర్మాణం విషయంలో ప్రమాణం సహకరించడం అవసరం.

విశ్వవిద్యాలయాలు లలితకళలలోను, సినిమా నిర్మాణంలోను శిక్షణకు అవకాశ మీయడం ముదావహం. కళా దర్శకత్వం కూడా పాఠంలో చేర్చబడితే యుక్తం కాగలదు. చలనచిత్ర కళా దర్శకుల సంస్థ కూడా బలపరచదగినది.

వీటికి తోడు చలనచిత్ర నిర్మాణంలో కళకు సంబంధించినంత వరకు మరి మూడు విషయాలకు ప్రాధాన్య మివ్వాలి.

ఒకటి సెట్స్ సౌందర్యం.

రెండవది : ఏయే సెట్లు చిత్రానికి అవసరమైనవీ ముందుగానే యోచించుకొని, నిర్ణయించుకోవడం మూడవది వర్ణచిత్రాల కళాదర్శకత్వం.

సెట్ సుందరంగా వుండాలంటే దీనిలో వుంచవలసిన వస్తు సముదాయం అవసరమైన మేరకే వుండేటట్లు చూడాలి. సెట్‌లో వుండే ప్రతి వస్తువుకు కథతో సంబంధం వుండాలి.

విదేశాలలో నిర్మాతలు పాత వర్ణతిలో కొయ్యను, గుడ్డను వుపయోగించడానికి ఇదులు 'ఫోయ్‌ప్లాస్టిక్'ను, ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నారు. ఇది మిక్కిలి సుందరమేగాక, కాలం కూడా కలిసివచ్చడానికి తోడ్పడుతుంది.

ఇక వర్ణచిత్రాల విషయం. రంగులు కొన్ని ప్రత్యేక గుణాలను ప్రతిబింబిస్తాయి. నీలి రంగు ఆకాశానికి, మందమారుతానికి, ఎరుపు అగ్నికి, వేడికి, పసుపురంగు సూర్యకాంతికి వెలుగుకు, ఆకుపచ్చ చెట్లకు, ప్రకాంతికి చిహ్నాలుగా భావించబడుతాయి. ఈ రంగులను ఆయా ఘట్టాలకు, దృశ్యాలకు అనుగుణంగా ఉపయోగించుకోవడం కళా దర్శకునికి విధి విహితం.

వర్ణ చిత్రాల నిర్మాణంలో పేర్పేరు రంగుల మధ్య సామరస్యం కథ రక్తి కట్టడానికి ఎంతో తోడ్పడుతుంది. చిత్రంలోని దృశ్యం ఏ కాలానికి చెందినదీ కూడా రంగు సూచించాలి. మన దేశంలో రంగుల విషయంలో పరిశోధనలు జరపడానికి తగిన అవకాశాలు లేవు. ఇవి కలిగిన నాడు కాని సమగ్ర పరిశోధనలకు అవకాశం లేదు.

చిత్రజగతి

విమల్‌రాయ్ ప్రొడక్షన్స్‌వారు ఫిరోజ్ ఖాన్, చాంద్ ఉస్మాణి మున్నగువారితో 'అమానత్' చిత్రం తయారు చేస్తున్నారు.

• • •

బొంబాయి మీనాక్ చిత్రంవారు సురయ్య, ఆత్మాలతో తయారుచేసిన 'విల్వమంగళ్' చిత్రం వచ్చే శుక్రవారంనాడు విడుదల చెయ్యబడుతుంది.

కర్నూలు, మార్చి 11—గత సంవత్సరం ఇంటి సమస్యను మునిసోయిస్తూ జారిపోయిందట్టి ఉత్తమమను వచ్చే ఏప్రిలులో అమలు పరచాలని కోరుతూ కర్నూలు ఎల్లా చేసిన పనివారి తరపున మునిసిపల్ చెయిర్మన్‌కు, కమిషనర్‌కు మెమొరాండం సమర్పించి బర్రింపి.

హరిదాసి

(5 వ పేజీ తరువాయి)

"తాగం వేయనక్కరలేదా?"

"తాళాలు జమీందారుల యిళ్ళకు. ఈ గుడిసెలో యేముందని?" అన్నదామె నవ్వుతూ.

ఈ జవాబుకూడ జమీందారుకు సూటిగా తగిలింది. "ఈమె దెప్పి పొడవడంలో చాలా అగ్రగణ్యురాలు" అనుకున్నాడతడు.

"పాపం మీరు చాలాదూరం నడిచినట్లున్నారు. మీకు శ్రమ విచ్చాను. ఇంకా కొంత దూరం నడవవలసి వుంది. అయినా అది యేమంత ఎక్కువ దూరం కాదు లెండి. మూడు నాలుగు ఫర్లాంగులు మాత్రమే వుంటుంది. మనమింకా వుత్తరంగానే పోవాలి" అన్నదామె.

"మీరు రోజూ వెళ్ళొ వుంటారట కదూ!"

"అవును రోజూ ఒకసారి కాదు—రెండు సార్లు వెళ్తాను. అయినా నాకీ దూరం లెక్కలేదు లెండి. నేనిలాటి దూరాలు చాలా నడిచాను."

ఈ మాట ఆమె సామాన్య భావంతోనే అన్నదేమో కాని, ఏకలవ్యబాలుకు మాత్రం అందులో ఏదో లోతైన భావం స్ఫురణకు వచ్చి, నవ్వుతూ—"మీరు నడవగలిగినపుడు నాకేనా కష్టం?" అన్నాడు.

"అది అందరూ అనుకునే మాటలెండి! కాని ప్రస్తురం మన విషయంలో చెల్లదు" అన్నదామె.

ఆకాశమంతటా చీకటి దట్టంగా అల్లుకుంది. అక్కడక్కడా చుక్కలు మెరుస్తున్నాయి. దారంతా పొలాలగట్లూ పుట్టలమీద నుంచే వుంది. అక్కడ కాలిబాటకూడా లేదు. పొదలూ తీగలూ తప్పించుతూ, ముందు నుందు హరిదాసి దారి చూపుతూంది. భూమంతా ఆరిపోయి బీటలువారి వుంది.

"టైట్ తేవడం చాలా మంచి పనైంది. లేకపోతే చాలా కష్టపడే వాళ్ళమే "అన్నాడు ఏకలవ్యబాబు.

కొంతసేవుండి, హరిదాసి— "చూడండి ఏకలవ్యబాబు! క్షమించండి. నేనిలా పేరు పెట్టి పిలవడం మీకు వింతగా వుందేమోగానీ నే నలాగే పిలుస్తాను. అలా పిలవడంలో నేనే మంత తప్పు చేస్తున్నాననుకోను" అన్నది.

"లేదు. ఎంతమాత్రం తప్పు లే"దన్నాడు ఏకలవ్యబాబు త్వరగా నడకసాగిస్తూ.

"సరే, చూడండి యీ భూమి ఎలా బీటలు వారిందో! ఇంతవరకూ యీ యేడు కూడా వర్షాలు లేవు. రైతు ప్రజలంతా గోల పెడుతున్నారు. ప్రతిదినం వర్షాగమనం కోసం ఎదురుచూస్తూ మాకళ్ళు మొక్కుకుంటున్నారు వాళ్ళు."

"ఏమీ? నదిలో నీరు పంటలకు చాలదా?"

"చాలదు. ఈ నదిలో ఎప్పుడూ నీరు వుండదు. వున్నా అది ఎల్లవు భూములకేచాలకుండా వుంటుంది. ఇక్కడినలా ఎల్లవు భూములే తక్కువ. ఈ యేడు యింతవరకు వర్షములేలేవు. నాలుగురోజులక్రితం ఎక్కడో పడిమటివాగుల్లోకొస్త వర్షం పడిందట. అందుకనేనదిలో కొంచెం నీరు వచ్చింది. ఈ ఎట్టున బోరుగా వర్షాలు పడితే యీ యేడైనా వాళ్ళ అదృష్టం బాగుండవచ్చు."

జమీందారు మౌనంగా వూరుకున్నాడు. మరికొంతసేవయ్యాక—"అదిగో చూడండి, ఆ పెద్దరుపొదల్లోంచి చిన్న గుడ్డిదీపంతరు కనుపిస్తూంది. అదే మాలగూడెం ఇప్పుడు మనం నది దాటాలి. ఇక్కడ కొంచెం నీరున్నట్లుంది. జాగ్రత్తగా దాటాలి. తాటిపట్టకదలకుండా నేను పట్టుకుంటాను. మీరు అవతల వొడ్డు చేరండి," అన్నదామె.

జమీందారు మెల్లగా తాటిపట్టమీదనుండి ఆవలి వొడ్డుకు చేరి — "మీరు కూడా వచ్చేయండి. ఎట్ట కదుల్యాన్నట్లుంది. నేను పట్టుకుంటాను" అన్నాడు.

"భయంలేదు. నాకు అలవాటే" అని ఆమె నిముషంలో నది దాటింది.

ఈ "అలవాటే" అన్నమాటలో ఆమెకు తన శక్తిమీద తన తెంగ పూర్తి నమ్మకముందని అనుకుంటున్నాడు ఏకలవ్యబాబు.

నది వొడ్డింతా వెదురు పొదలు గుబురుగా అల్లుకొని వున్నాయి.

"ఏకలవ్యబాబూ! మన మింతసేపూ చీకట్లో వచ్చాం. ఇక్కడ కొద్దిగా దీపపు వెలుతుర్లు కనుపిస్తూ వున్నాయి. కాని, నిజానికి మన మింకా గాఢమైన చీకట్లోకి పోతున్నాము సుమండీ! ఈ వెల్తుర్లన్నీ గ్రుడ్డి వెల్తుర్లే. ఈ లోకంలో ఎప్పుడూచీకటే అల్లుకొని వుంటుంది. తరతరాలనుంచీ యీ అంధ ప్రజలకు వెలుతురే కనుపించడంలేదు."—యిలా చెబుతూ వుండగానే ఆమె కంఠం రుద్ధమైపోయింది. ఆ గ్రుడ్డి వెలుతురులో ఆమె కళ్ళవెంట అశ్రువులు రావడం జమీందారు గుర్తించకపోలేదు. మరికొంత సేపటికే వారు మాలగూడేన్ని చేరుకున్నారు.

అక్కడ రమారమి యిరవై గుడిసెలుంటాయి. అవి క్రిందికి వాలి, నేలమట్టమైపోతున్నట్లున్నాయి. కొన్ని గుడిసెలలో చిన్న గ్రుడ్డిదీపం లేవో వెలుగుతున్నాయి. కొన్ని టిలో దీపమే లేదు. ఆరు ఐయదు పొయ్యి పెట్టి యేవో రాబుటాకులు మంట పెడుతూ అంబలి వుడకపోస్తూంది ఒక తల్లి. పిల్లలు. "ఆకలేస్తుందే అమ్మా అని గోల పెడుతూవుండే మీ అయ్య యింటికిరానీ, యిన్ని బియ్యపు గింజలు తెస్తే వుడికేస్తాను." అంటూ వుంది మరొకతల్లి పిల్లలను సముదాయించలేక బాధపడుతూ.

జమీందారు, హరిదాసి అప్పటికి రాగానే అక్కడివాళ్లు కొందరు చూచి 'అమ్మగారు వచ్చారు. అమ్మగారు వచ్చారు' అంటూ లేచి నిల్చున్నారు.

"బాబూ! మీరిప్పుడు పరీక్ష చెయ్యవచ్చు. యిక్కడున్న వారిలో యిద్దరు ముగ్గురికి నడిచిపోయే బత్తెంకూడా యీ గూడెం అంతా పెత్తకినా కనబడియ. మగల్లూ పొలాల్లో పనిచేసి, యజమానుల కిచ్చుటకు ఏకరణాల డబ్బులో పట్టి సంపాదించి తెస్తే ఈ రెల్లి ఎంతమంది పిల్లల కిచ్చుకు నిలుచుగలదు?"

హరిదాసి వచించిన పని గుడిసెలో మనుశక్తున్నవారంతా వరుగెత్తుకొని వచ్చారు. హరిదాసి ఇంకా యిలా అన్నది—"ఇక్కడంతా అనారోగ్యమే ప్రబలియున్నది. వీళ్ళ కెవ్వరూ మందులివ్వరు. వేగం చచ్చిపోవడానికి విషం కూడా వీరికి దొరకదు. జబ్బుతో కుళ్ళి కుళ్ళి పరలోకయాత్ర సాగించవలసిందే."

ఈ మాటలన్నీ వింటూ జమీందారు ఒక్కొక్కరివేపే దిగాలువడి చూశాడు. వారి దరిద్రనారాయణత చూసి నిజంగానే అరనిముళ్లల్లో వీళ్లు తిరిగాయి. వీళ్ళకు పాపం బట్ట కూడా లేదు.

చిరుగులలో నిండిన వస్త్రం మానాన్ని పూర్తిగా కప్పలేకపోతున్నది అనుకున్నాడు. అక్కడ చాలావరకు పిల్లలు, ఆడవాళ్లు, ముసలివాళ్ళు మాత్రమే వున్నారు. మగవాళ్ళు అంతా కూలిపనికి పోయారు. ప్రతిగుడిసెలోనూ జ్వరాలతో, జబ్బుంతో బాధపడేవారి మూలుగులు దరిద్రదేవతను తోడుకొనుతూ వున్నాయి.

"వీళ్ళు అస్పృశ్యులు. అందుచేత ఎవరూ వీరిని ముట్టరు. అంటారు. వీరిని ప్రభువులూ, ప్రజలూ కూడా చూడలేరు. అందరనే ఆలయపుసొమ్ము వీరికి ఖర్చుపెట్టాను. అది ప్రజలదృష్టిలో పాపమయిపోయింది" ఇలా అంటూ వుంటూనే ఆమె కళ్ళల్లో నీళ్ళు జలజలా రాలాయి. అనేకమంది అనేకసార్లు వారివారి కష్టాలను మొరపెట్టుకుంటే జమీందారు వాళ్ళను సమదాయించడానికి వెళ్ళారు. కాని యింతవరకూ తన జీవితంలో ఎన్నడూ యింత దరిద్ర ప్రజను చూడలేదు. ఆ గూడెంలోని దరిద్రతా, నిరుపేదరతనం, ఆ ప్రజలలోని దైన్యం చూసి అతను నిలువునా నీరైపోయినాడు.

"మీరు చెప్పినదంతా అక్షరాలా నిజం. ప్రజాసేవకులో యిలాంటివాళ్ళు వున్నారనే నే ననుకోలేదు. నా జమీందారీలోనే కొంత ప్రజ యింత నీచస్థితిలో వున్నారని నాకు తెలియనేలేదు తెలిసే అవకాశం కూడా కలుగలేదు" అన్నా దరదు ముఖం దించుతూ.

"అది మీ పొరపాటు కాదు. "ధనమూలం మిదం జగత్" అని ప్రపంచమంతా దనికులది, వారు తలచుకుంటే ఏమైనా చెయ్యగలరు. అసలు వీళ్ళు ప్రజాసేవకులో ఒక భాగంగా ఎరిగి గణించబడ లేదు. కాతిలోనైతేనేమి, ధన విషయంలోనైతేనేమి, వీరెప్పుడూ క్రిందివారే! వీరికి జ్ఞానం శూన్యం. నిజంగానే మేము అంటరానివాళ్ళం. "మాకు యే హక్కులూ లేవు మాకు డబ్బులేదు. కనుక పళ్ళు వంచి పని చేస్తే యేవైనా దర్మాత్ములు కూలి డబ్బులు యిస్తే, దానితో కాలం గడుపుకోవాలి"అనే అభిప్రాయాలు వీరిలో బాగా నాటుకు పోయాయి. ఇంక వీరు మంచి స్థితికి యెలా వస్తారు?" అన్నదామె.

జమీందారలా స్తబ్ధుడై నిల్చున్నాడు. కొంతసేవయ్యాక—"చాల రాత్రయింద నుకుంటాను. మీ కెంతో శ్రమ యిచ్చాను. ఇంక వెడదామా?" అన్నదామె.

"పదండి" అన్నాడు జమీందారు.

అప్పటికి చంద్రోదయమైంది. సన్నగా పాడుతున్న నీటిలో చ

ఆరోగ్యమునకు మార్గదర్శి

124 పేజీల పుస్తకము ఇందులో జబ్బులను ఎలనివుగా, తేలికగా మామూలుగా, అర్థమయ్యే నమూనుచేయు మార్గములు వివరింపబడి యున్నవి ఈ పుస్తకము యిప్పుడు 1వ కూర్పు (మూడవసారి పునర్ముద్రణం) 0-8-0 అణాలు పోస్టేజి సాంపులు పంపండి. జే & జే పబ్లిషర్స్, రెసిడెన్సీ రోడ్డు, హైదరాబాద్-దక్కన్.

ఆంధ్ర అగ్రికల్చరల్ అండ్ ఫిషరీస్ డిపార్ట్మెంటు సాయిల్ కన్సర్వేషన్ స్కీము

టెండరు నోటీసు

అనంతపురం తాలూకా యిరికిలపల్లె గ్రామంలో సాయిల్ కన్సర్వేషన్ (భూసారపరిరక్షణ) పనులు చేయుటకుగాను పిలువబడిన టెండర్లను 4-4-55 లోగా సా. 3 గం. లకు ఆఫీసు డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చర్, ఆంధ్ర, మదరాసు-2 గారికి చేరునట్లు పంపవలెను. అట్లు చేరిన టెండర్లు 4-4-55 లేదీ సా. 4 గం.కు తెరవబడును.

మట్టి త్రవ్వి గట్టు వేయుట మరియు రబుల్ మాజనరీతో వేస్టు వియర్సు, చెక్ డ్యాములు నిర్మించుట సాయిల్ కన్సర్వేషనుకు సంబంధించిన ముఖ్యమైన పనులు.

అనంతపురం సాయిల్ కన్సర్వేషన్ స్కీము, అసిస్టెంటు అగ్రికల్చరల్ యింజనీరుగారిండుండి దరఖాస్తు వెంట మే కార్యాలయంట్లకు గాను రూ. 10/-లు, సెబ్సిడీ కార్యాలకు గాను రూ 0-2-6 లు క్రింద వివరించిన హెడ్ ఆఫ్ అక్కౌంట్లకు డ్రా చేస్తున్న గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించి పొందిన చలానా పంపి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

టెండరు డాక్యుమెంట్ ఖరీదు: (హెడ్ ఆఫ్ అక్కౌంటు) XXIX అగ్రికల్చరల్-రిసీప్ట్సు-మిసలేనియస్-ఆంధ్రా

సబ్సిడీ టోకన్సు: (హెడ్ ఆఫ్ అక్కౌంటు) XIII అదర్ టాక్సెస్ ఆన్ డ్యూటీస్-ఆంధ్రస్టేటు.

టెండరులు దేయనిమిత్తమై ప్లానులు పొందవలసిన అవసరము లేదు. అనంతపురం సాయిల్ కన్సర్వేషను స్కీము, అసిస్టెంటు అగ్రికల్చరల్ యింజనీరుగారి ఆఫీసులో, ఆఫీసుపనిచేయు కాలములో ఉదా. 11 గం. నుండి సా. 5 గం. వఱకు ప్లానులు మాడవచ్చును. ప్లానులు కావలసినవారు బ్లూప్రింటు ప్లానులకుగాను 10 లు, ఫోటోస్టాట్సుకు రూ. 0-2-6 పదవూరించిన హెడ్ ఆఫ్ అక్కౌంటు గవర్నమెంటు ట్రెజరీలో చెల్లించి చలానా దరఖాస్తుతో అనంతపూర్ కన్సర్వేషను స్కీము, అగ్రికల్చరల్ యింజనీరుగారికి పంపితే ప్లానులుపొందవచ్చును.

సాయిల్ కన్సర్వేషన్ పనుల కొరకు టెండరుతో డిపాజిట్టు చేయవలసిన సొమ్ము క్రింద నుదహరింపబడినది.

1. పనులయొక్క మొత్తము విలువ రు. 1,41,500
2. ధరావతు సొమ్ము రు. 3,538

డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చర్ అండు ఫిషరీస్, ఆంధ్ర, మదరాసు-2.

4-3-1955

దక్షిణ ఇండియా సంస్థానములకు పెయిన్ ఏజంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు - 2.
బ్రాంచీలు: బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్.

వసంతకుసుమాకరము

మధుమేహము (DIABETES)
అతిమూత్రము మొదలగు వ్యాధులను పోగొట్టి బలము నిచ్చును

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరుసాము, తూర్పుగోదావరిజిల్లా
మద్రాసు రిజిస్ట్రేషన్ నెం. 1215

జీవితమును
మలబద్ధకము
భారముగా చేయనీయకండి

తలనొప్పులు కోష్టబద్ధతను, ఆకలిమాంద్యమును, నిద్రిస్తిరు, మందగతి తనము అనేక రోగములకు ఆకరిబద్ధకము ఎర్రబారినమలుగా కనుపించును. కాని మందులకంటె మీ శరీరాన్ని పెద్ద భారముగా చేయునవసరము లేదు. బ్రూక్లాక్స్ సేవించగానే 10 గంటల తరువాత రేగుటాకు పైన చూపబడిన విధముగా పనిచేయును. ఈ రాత్రి ఒక్క పిల్లను తీసుకు వేసుకోండి రేపు ఎంత తేలికగా, ఎంత చక్కగా వుండబోతో గమనించండి. కాని తప్పక పేరుగలిగిన బ్రూక్లాక్స్ అని మాత్రం కొనేటప్పుడు గుర్తుపెట్టుకోండి.

బ్రూక్లాక్స్
మిమ్మల్ని రాత్రి రాత్రి సరిదిద్దును
(కోకో చాక్లెట్ రుచిగల ఎక్సరేటివ్, అందరి చేత మెచ్చబడినది)
తయారుదారులు:
టేకియాలజీ మర్చెంట్స్ లిమిటెడ్,
99 A, అప్పర్ సర్క్యులర్ రోడ్,
కలకత్తా 1.

పెద్దకథ

(గతి నంచికి తెలివాయి)

4

బి.గారాలో చిన్న దేవుడు వెలుగుచున్నది. పద్మావతి రామున్ను చిన్న నవమీది విప్రపోయినప్పుడు జమీందారు ఎగ్గు ఆయాన మొత్తం వారాసేపు తాపిడి ఒకగంట క్రిందటే నిద్రపోయారు కాని యింతలోనే ఒక ఎగ్గు తెలపిన్ అనబడి తెలిసి వచ్చేసింది మూలనుగా అతను ఎక్కడికి తిరిగి మానేసరికి కాస్త చిక్కిన యెవరో ఒకవ్యక్తి తలపంచుకుని పొర్చున్నుంది అతను ప్రశ్నించి— "ఎవరు?" అన్నాడు.

"నేనే"

"ఎవరూ, హరిదాసియా? యింత అర్ధరాత్రి యేమా వచ్చావు?"

"క్షమించండి తమ ఆరోగ్యం బాగులేదని నిద్రపట్టిందోరేదో మానిపోతానని వచ్చాను."

"ఒక్కరెవే వచ్చావా?"

"అవును. నా కిది అలవాటే గూడెంలో యెవరికైనా అస్వస్థతగా వుంటే రాత్రిపూట వెళ్ళి చూసివస్తాను. పాపం వాళ్ళ రోగి ఏ స్థితిలో వున్నారో కూడా తెలుసుకోలేని అజ్ఞానులు" అన్న దామె జాలిగా.

జమీందారుకు—ఆమె సాహసానికి ఆశ్చర్యమేసింది. తెలుగోనడిమనేది అలవు విషయానికి ఆమె తోగిలి నంబంధమే కారణం"

"నిజమే కాని మీరు తెగువను పరిష్కరించడం విషయంలో ఆమెపై ఎక్కువ పరిస్థితిహీనమైన ప్రజలను ఏమం"

"నేను మీరా వుదా? ఆ ఏమం?" అన్నాడు జమీందారు గోపిని పరిశీలనగా చూస్తూ.

"ఎంతమాత్రం లేదు పక్షపాతం మాదిరా అది న్యాయమే అవుతుంది" అన్నాడు గోపి.

"సరే, యీ తెగువ పరిష్కరించడమనేది వారనుకున్నంత సులభం కాదనీ, హరిదాసిలో వారాలోచించిన కౌశలాన్ని నాకు అర్థమయ్యేలా పరికా ఆమెను నేనే పిలిచిగానూ ఒకసారి లేనని నామాటగా వారందరికీ చెప్పు"

"చిత్తం నేను తలవలి తెలుసుకుంటాను"అని వెళ్ళిపోయాడు గోపి.

6

ఆ దినం సాయంత్రమే హరిదాసిగుంటి వద్ద పెద్ద కొట్లాట జరిగింది హరిదాసి గూడెంలో వారందరినీ తన యింటిముందు కూర్చోబెట్టి వారికి సత్యాగ్రహం అంటే యేమిటో, దానిలోని శక్తుత్యాహాలు, ఫలితాలు, గాంధీగారు దానినెలా అమలు చేశారో అన్నీ బోధపరుస్తూవుంది. ఇంతలో ఒక పాతికమందీ పెద్దపెద్ద కర్రలుపట్టుకుని యింటి మీదకు వచ్చారు. వారంతా ధనవంతుల తరవువారు. వారి రాకను చూస్తూనే ఆమె—

"సోదరులారా, మీరనవసరంగా పోట్లాడి వారితో వైరం తేకండి. వారిని నమర్థించే బాధ్యతనాది" అని, ముందే తనవారిని వారించింది. గూడెం ప్రజలంతా నిలబడి వింత చూస్తూవున్నట్లు నిలబడి చూస్తున్నారు. ఇంతలో వారందరూ పెద్ద అట్టహాసంతో వచ్చారు. వారిలో కొందరు పెద్దలుకూడా వున్నారు. వారిలో ఒకాయన—"యిక్కడ మీరంతా చేస్తున్న దేమిటి? పూజారిణివై యుండి యిల్లాంటి అనీతికార్యాలు చేయడానికి నీకు కొంచమైనా సిగ్గుండాలి. అసలు నీ విలాంటి నీచపు పనులు చేస్తూ వుంటే దేవికి ఆగ్రహం కలిగి తప్పకుండా శిక్షిస్తుంది. వీరందరినీ మామీదకి దండెత్తమని ప్రోద్బలం చేస్తున్నావా? జమీందారు దన్నున్నాడని ఆలోచిస్తున్నావు కాబోలు. నిన్ను, జమీందారుని కూడా ఒక్క క్షణంలో అణిచేయగలము" అని ఇంకా ఏమో అరుస్తున్నాడు.

ఆమె కొంచెంకూడా జంకకుండా ముందు కొచ్చి శాంతంగా—"అయ్యా! కొంచెం ఆగండి. ఇక్కడ మీరనుకున్న నీచకార్యాలేమీ జరగడంలేదు. అనవసరంగా మీరు దురభిప్రాయపడుతున్నారు ఏ విషయాన్ని అయినా కొంచెం ఆలోచించి పర్యవసానం చూడండే తొందరపడకూడదు."

ఆమె అలా వారిస్తూండగానే సైకిల్ మీద గోపీ వచ్చాడు. "మీరందరూ పూజారిణిమీద కిలా కత్తిక్రిందుకువచ్చారని జమీందారుకు తెలిసింది. మీకే సందేహాలున్నా నలహాలున్నా జమీందారునే కలుసుకోవాలిగాని, ఈ తగవు పరిష్కారంకానిదే మీరు పూజారిణితోగాని, ఆమె మీతోగాని సంప్రతింపులు, తగవులాటలకు పిలువలేదని జమీందారుగారు మీకు తెలియజేయమన్నారు" అన్నాడు గోపి

"బాగుంది: మహారాజా అంటే మరొకటి తన్నమన్నట్లుంది. "జమీందారుకు రోజులు దగ్గరపడినట్లున్నాయి" అన్నా దొక మహాశయుడు.

వారందరూ ఒక్కొక్కరే పూజారిణి పైపు 'జాగ్రత్త' అన్నట్లు చూస్తూ మెల్లమెల్లగా జారుకున్నారు.

"ఇప్పటికింక మీరు కూడా వెళ్ళండి మీమీ పనులు ప్రశాంతంగా చూసుకోండి న్యాయాన్యాయాలు చూడడానికి పైన భగవంతుడున్నాడు." అన్నది పూజారిణి-స్నిగ్ధగంభీర స్వరంతో.

గూడెంవారంతా ఆమెకు వినమ్రులై నమస్కరించి వెళ్ళిపోయారు గోపిమాత్రం అక్కడే సైకిలు ఎట్టుకుని అలా నిల్చున్నాడు

"తమరు నిల్చునే వున్నారు. లోపలికి దయచేస్తారా?" అన్నది హరిదాసి వినయంగా. హరిదాసి అతనితో మాట్లాడడం యిదే మొదటిసారి అతను మాట్లాడకుండా సైకిలు నిలబెట్టి హరిదాసి ననుసరించాడు ఆమె అతనిని లోనికి తీసుకొని వెళ్ళి 'యిలా దయచేయండి' అన్నది అతడు మౌనంగా కూర్చున్నాడు.

"మీరు విరల్ బాబు దగ్గరనుండే వచ్చారా?"

"అవును మీకా సందేహం ఎందుకు వచ్చింది?"

"మరేం లేదు జమీందారుగారు యివ్వడు మీరు చెప్పమన్నట్లు చెప్పమన్నారా? అని"

"నిజం చెప్పాలంటే అతడలా చెప్పమన లేదు. ఆయన కీ గొడవేమీ తెలియదనలు, నేను బంగాళానుండి వస్తూ వుంటే దూరం నుండి వీరంతా మీ యింటిపైపు రావడం చూశాను తప్పకుండా ఏదో గల్లంతు జరుగుతుందని యిక్కడికు వచ్చి వీరినలా అవుచేశాను. ఇంతకీ జమీందారుకీ విషయం తెలిస్తే అతడు బహుశా నేను చెప్పినట్లే చెప్పమంటాడు. అతని విషయం నాకు బాగా తెలుసు" అన్నాడు గోపి.

"మీరు తెలిసి వుండవచ్చు. కాని యీ విషయంలో మీరు పొరబడ్డారు జమీందారు పన్నిటికీ అలా చెప్పివుండరు" అన్నది.

ఆమె ఏ విషయాన్నాధారం చేసుకొని అంత నిశ్చయంగా చెబుతూ వున్నదో అతనికర్థం కాలేదు.

"ఎందుకు చెప్పరు? ప్రజలు మీతో పోట్లాడడం ఆయన కిష్టమంటారా?" అన్నాడు గోపి

"ఇష్టం లేదు కాని అలా పోట్లాడడంలో న్యాయం, సహజత్వం వున్నదని ఆయన అభిప్రాయం"

"అలా అయితే జమీందారు రేపే తగవు పరిష్కరించబోతాడని ఆ తీరులో మీరు నేర్పులు లోతాన?" అన్నాడు గోపి కొంచెం విదారం కళ్ళల్లో సూచిస్తూ.

"ఆ విషయం నాకేమీ తెలియదు జమీందారుగారి రీతిపరంగా వారో ఎప్పుడు మీరు చెప్పండి చేస్తే చేస్తే మీరు ఆ విషయం నాకా తెలియదు"

"అలా అయితే, జమీందారుగారి అభిప్రాయాలను తాత్పర్యాలను ఎలా తెలుసుకోగలం? అన్నాడు గోపి నాశ్చర్యంగా ఆయన వైపు చూస్తూ

"చెప్పడాని కేమున్నది? మీరు అయిన్నూ గూడా ఒకవిధంగా అభిప్రాయపడితే నేనే విధంగా అనుకున్నాను కాని, యిది కేవలం అనుకోవడమే కాదు ఇది సత్యమై తీరుతుందని నాకు బాగా నమ్మకం అందుకే మీరు పొరబడ్డారన్నాను మీరు చెప్పిన మాటలన్నీ ప్రజలందరికీ జమీందారు మీద దుర్భిప్రాయం యేర్పడింది అ కారణంగా జమీందారు కేమైనా విపత్తు రాదుగదా అని భయం—" యిలా అంటానే ఆమె కొంచెం నిగ్గుపడి నట్లయింది గోపి తలెత్తి ఆమె ముఖంలోకి చూశాడు నెమరుతూ చూస్తున్న ఆమె చూపులో నిరాశా పూరితమైన భయం స్పష్టంగా కనిపిస్తూంది. అతడు కొంచెంసేపు మౌనం వహించి—"మీరిలా భయపడి నట్లయితే ఇంకేమీ ప్రమాదం లేదు, ఇంతకీ ఏ విధమైన దుస్సంఘటన జరక్కుండా నేను వెళ్ళి తగిన బందోబస్తు చేస్తాను."

మరి కొంతసేపు యిద్దరూ మౌనంగా వున్నారు-"కాని ఒక విషయం చెప్పాలి. ఇప్పుడు నేనువచ్చి మీ తగవులో కలుగజేసుకోకముందే జమీందారు మీద ప్రజల కున్న కోపం వుంది. దానికి కారణం మీరు గాని ఆతడుకాదు. నిన్న రాత్రి మీరు వంటరిగా ఆయనవద్దకు పోవడం ప్రజలందరికీ తెలుసు."

ఈ మాట వినగానే ఆమె గతుక్కుమన్నట్లయింది. ఏదో తప్పుచేసిన దానిలా ఒక్కడుగు దూరంగాపోయి నిల్చుని ముఖం ప్రక్కకు తిప్పుకుంది ఇది గోపీ కనిపెట్టకపోలేదు అతనికా యిలా అన్నాడు. "ఇంతన్నల్ల విషయానికి నేను మిమ్మల్ని అపార్థం చేసుకున్నానని అనుకోవద్దు. మీరలా వెళ్ళడంలో కేవలం ఏ దురుద్దేశ్యం లేకపోయినా, అది ప్రజల దృష్టిలో నీచంగా కనువిస్తుంది ఒక మంచిపనికి కూడా సమయా సమయాలుంటాయి. ఒక్కొక్కప్పుడు అపరాధం లేకుండానే సంఘానికి, జడియవలసివస్తుంది."

గోపీ ఆమె సమాధాన మేమి చెబుతుందో అన్నట్లు ప్రశ్నార్థకంగా ఆమె వేపు చూశాడు కాని, హరిదాసి కొంతసేపటివరకు తన్నుతాను సంబాళించుకోలేకపోయింది. గోపీ అన్న మాటల్లోని అంతరార్థాన్ని ఆమె గ్రహించక పోలేదు.

"కావచ్చు గోపీబాబూ, మీరు చెప్పినదంతా సత్యమేకావచ్చు. నిజానికి మీరు చాలా ఉదార పురుషులునీ—ప్రపంచంలో వివ్యక్తులంతా యిప్పుడు మీరు నన్నర్థం చేసికున్నట్లే అర్థం చేసుకుంటారని, నా దోషాలు నన్నుంటినీ క్షమిస్తారనీ నే నెన్నడూ అనుకోను. కాని జరిగిన విషయానికి నేనేమీ చింతించడంలేదు" అన్నది—వంచిన తల పైకెత్తకుండా.

ఇది ఆమె మామూలుపాపే. తాను యేపని చేసినా దాని పరిణామం యే మైనా ఆమె యెన్నడూ తాను తప్పు చేసినట్లు భావించదు.

"ఇక నేను వెడతాను. జమీందారు విషయంలో ప్రజలు యే విధమైన హానీ తలపెట్టకుండా ముందు జాగ్రత్తపడాలి" అంటూ లేచాడు—గోపీ.

"అవును. నేనుకూడా మిమ్మల్ని కోరేది అదే. యీ తగవు పరిష్కారమయ్యేవరకూ మీరు కొంచెం జాగ్రత్తతో వుండండి" అన్నది ప్రార్థనా పూర్వకంగా.

గోపీ వెళ్లాక ఆమె చాలాసేపు అలానే శూన్య దృక్కులతో చూస్తూ నిల్చుంది సూర్యుడస్తమించి యెంతోసేపయింది కుటీరమంతా చీకటిగావుంది. ఆమె దీపం వెలిగించాలన్నమాట కూడా మరిచిపోయింది. కొంతసేపయాక ఆమె మంచంమీద బోర్లపడి వెక్కివెక్కి యేడ్వనారంభించింది. ఆమె కళ్లనుండి ఆవిరళంగా అశ్రుధారలు ప్రవహిస్తున్నాయి బహుశా ఆమె జీవితంలో అంతదీర్ఘకాలం యెన్నడూ యేడ్చివుండదు కొంతసేపు యేడ్చియేడ్చి అల్లానే నిద్రపోయిందామే.

ఖాణాలో రెండుగంటలు కొట్టారు హరిదాసి కిప్పుడే తెలివివచ్చింది. పెదురు చువ్వలతో కట్టిన కిటికీ నందుల్లోంచి వెన్నెల ఆమె ముఖంమీద పడుతూవుంది ఆమె దిగ్గున లేచి తడిక దగ్గరగా వేసి పొలాల్లోంచి నడవసాగింది. ఆమె యెందుకో చాలా తొందర పడుతున్నట్లు నడుస్తూంది అరగంటలోనే ఆమె బంగాళాను సమీపించింది బంగాళా చుట్టూ చెట్లుదట్టంగా వున్నాయి ఆమె తూర్పు వేపున వున్న మామిడితోపులోనుంచి గబగబా నడుస్తోంది "ఆగు" ఎవరిదో గొంతు భయంకరంగావుంది. ఆమె ఒక్క అడుగు వెనక్కి వేసి "ఎవరది?" అన్నది వణుకుతున్న కంఠంతో ఇంతలో ఎవరో ఆమె నెత్తిమీద పెద్ద దుడ్డుతో బాదారు. ఆమె ఒక్క కేకపెట్టి నేలకూలింది.

7

ఆమెకు తెలివివచ్చి చూచేసరికి ఆమె బంగాళాలో ఒక మంచంమీద ఐదుండబెట్టబడి వుంది. ఒక ప్రక్క రామన్న దెదురుతూ నిల్చుని వున్నాడు. ప్రక్కనే కుర్చీలో కూర్చుని తదేకదృష్టితో ఆమెవేపే చూస్తున్నాడు జమీందారు

ఆమె తలమీద రక్తంతో తడిసిన కట్టు కట్టబడి వున్నది ఆమె ఏమీ పిప్పి, జమీందారు పై పొకసారి చూచి, మళ్ళీ కళ్ళు మూసుకుంది

"ఎలావుంది?" అన్నారు విరల్ బాబు.

"ఎక్కువ బాధేమీ లేదు తలదిమ్ముగా వుంది" అన్న దామె

కొంత సేపయ్యాక ఆమె — "నన్నిక్కడికి రెవరు తీసుకువచ్చారు?" అన్నది

"ఈ విషయం జరిగేసరికి నేను మేలుకునే వున్నాను. ఏ కేక వినిపించి 'ఏమిటో' అని వచ్చి చూస్తే నిన్ను ఎలపగిలి పడివున్నావు ఇంత అర్ధరాత్రప్పుడు నీ పిలా లాంటిదాన నహించకపోయారు"

"అయితే నాకు తెలుసు. నాకు ఎప్పుడూ ఆలా అనిపిస్తే మీకైనా రావలసిందే. అయినా దీంట్లో మీరాలోచించవలసిన పని యేమీ లేదు అన్నదామె మామూలుగా.

జమీందారామేతో ఎక్కిళ్లనం త్రాగింది. "ఎప్పుడు పూర్వం వాళ్ళకు నేమీ అపరాధం చేయలేదు. ఇంకా వారిలోదుబుచేశారో!" అన్నాడు.

మీ ఏనవసరంగా శ్రమ పడ్తారు. ఇందులో వ్యక్తిగతం లేదు. నేను మీతో కొన్ని మాటలు చెప్పాలనివుంది మీరిప్పటికైనా నన్ను మరిచిపోలేదనుకుంటాను" అన్నదామె అతనివేపు చిరాకుతో చూస్తూ

"ఇప్పుడే కాదు నేను మొదటి వినమే అనుమానించాను కాని నాహసించి నిన్నడగలేదు"

"అయితే, మన వివాహ విషయం మీరు పూర్తిగా మరిచిపోలేదన్న మాట మీ తప్పుటి సంగతులు బాగా గుర్తులో లేవనుకుంటాను నేనూ చిన్నదాన్నే అయినా, మా అమ్మ తర్వాత చాలారోజులవరకూ యెప్పుడూ ఆ సంఘటనలనే మననం చేస్తూవుండడంచేత, నాకా విషయాలన్నీ బాగాగుర్తు వున్నాయి. మీ అమ్మగారికి నే నంటే యెంతో యిష్టం" అన్న దామె ఒక నిరీహమయిన నిట్టూర్పుతో.

విరల్ బాబుకు పూర్వపు విషయాలొక్కటొక్కటే గుర్తుకొస్తున్నాయి—అప్పటి కతనికి 12 సంవత్సరాలాయి. ఆయేడే తన మేనమామ కూతురైన సరళనిచ్చి వివాహం చేశారు. ఆ వివాహం కేవలం అతనితల్లి పంతంమీద జరిగింది. విరల్ బాబు తండ్రియైన విశ్వనాథంగారికి ఆ వివాహం ఎంతమాత్రం యిష్టంలేదు. దానికి కారణం—సరళ తండ్రి దుష్ప్రవర్తనయే ఉన్న ఆస్తియంతా స్త్రీలాలస చేతనే పాడుచేశాడు కాని, విరల్ తల్లి సరళ తన అన్నకూతురనే అభిమానం చేతనో, లేక ఆమె చక్కనిదనో ఆమెనే తన కోడలి గా చేయాలనే పట్టుపట్టింది. ఆ మె నిరంతరం రోగిష్టి అవడంచేత కుమారుని వివాహం త్వరగా చెయ్యాలని, తన కళ్ళ ముందరే చెయ్యాలని భర్తను వేడించి విరల్ కి 12వ యేటనే పెండ్లి చేయించింది పాపం మరి రెండు సంవత్సరాలకే ఆమె చనిపోయింది. ఆమె బ్రతికివుండగా అప్పుడప్పుడు కోడలిని రప్పించుకొని, తన కోడలు సుగుణవతి అనీ, రూపవతి అనీ మురిసిపోతూవుండేది ఆమె చనిపోయాక విశ్వనాథంగారు కోడలిని తీసుకువచ్చే ప్రయత్నా లెన్నడూ చెయ్యలేదు. విరల్ బాబు పెద్ద చదువులకని పట్టణంకు వెళ్ళిపోయాడు. అతని కిప్పుడప్పుడు ఏదో బొమ్మల పెళ్ళిలా తన పెండ్లి విషయం గుర్తుకు వచ్చేది. అతని చదువు పూర్తయి ఇంటికి వచ్చేసరికి తండ్రి మరొక గొప్ప సంబంధం నిశ్చయించాడు. అప్పుడు మాత్రం విరల్ బాబు తాను సరళను తీసుకు రావాలనుకుంటున్నానని, మరొక వివాహం చేసుకోడల్సుకోలేదనీ చెప్పాడు. విశ్వనాథంగారు సరళ తండ్రి చనిపోయాడనీ, సరళని ఆమె తల్లి యెక్కడికో తీసుకొనిపోయిందనీ, వారి వునికి కూడా తెలియదనీ చెప్పి, కష్టంమీద అతన్ని ఒప్పించి మళ్ళీ పెళ్ళి చేశారు ఆ తరువాత విరల్ బాబు, పూళ్ళో కొందరు పెద్దల ద్వారా, తాను ఎట్లంటే చదువు కుంటున్నప్పుడు సరళతల్లి సరళని దిగ బెట్టడానికి తీసుకువచ్చిందనీ, అంతకు కొద్ది రోజుల క్రితమే సరళ తండ్రి చనిపోయినాడనీ, విశ్వనాథంగారు సరళను కోడలిగా పరిగ్రహించుటకు ఒప్పుకోలేదనీ, దానికి కారణం సరళ మేనరికపు పిల్లఅయినా వారి "సాంప్రదాయం" మంచిది కాదని, సరళ తండ్రి దుష్టుడని, చెప్పివారిని పంపించి వేశారని విన్నాడు కుమార్తె భవిష్యత్తు ఇలా పాడైపోయిందనే దుఃఖంతో సరళతల్లి ఆమెను తీసుకొని తిరిగి స్వగ్రామం చేరకుండా మరెక్కడికో వెళ్ళిపోయిందట అటు తరువాత సరళ విషయమే విరల్ బాబుకు తెలియలేదు.

"జారిపోయిన వస్తువు తిరిగి లభిస్తుందేమో నని ప్రపంచంలో అందరికీ ఆశవుంటుంది. కాని నాకు మాత్రం అది తిరిగి దొరకదనే అనిపిస్తుంది. ఒకవేళ దొరికినా దానికి మును పటి విలువ లేదేమో అనుకుంటాను. అనుకోకుండానే మీరు నాయందు కొంత దయా, అభిమానమూ చూపారు, కాని నా స్థానాన్ని నే నెన్నటికీ పొందలేకపోయాను" అన్నది.

విరల్ బాబు ఆమె చెయ్యి గట్టిగా పట్టుకొని "ప్రపంచంలో అతి దురదృష్టవంతుల్లో నీ వొకటివు కాని నీ అదృష్టానికి నేను పూచీ పడలేకపోయినా, దురదృష్టానికి కారణం మాత్రం నేను కాదంటే నీవు క్షమిస్తావనుకుంటా నీ విషయంలో నేను హృదయపూర్వకంగా చేసిందేమీ లేదు" అంటూ వుండగానే అతని నేత్రాలు అశ్రుపూరితాలయినై.

ఆతడసంతృప్తిగా ఆమె కళ్ళల్లోకి చూశాడు. పాలిపోయి, రక్తహీనంగా వున్న ఆ ముఖంలో ఏదో తేజస్సున్నట్లుగా వుంది రాత్రి యేడ్చినందుకు అలసిపోయి లోతుకు పోయిన ఆమె కళ్లు యేదో చెప్పరాని ఆవేదనను సూచిస్తున్నాయి తలమీద తగిలిన దెబ్బకు కట్టిన రక్తపువారలతో పాటు వాలు వేపు యేడ్చిన కన్నీటి చారలుకూడ ఆమె ముఖంమీద స్పష్టంగా కనుపిస్తున్నాయి.

"ఒక వ్యక్తి సుఖదుఃఖాలకు యెవరూ కర్తృత్వంవహించలేరు నాజీవితం ఎంత అర్థమ్యంగా గడచినా, నేనెక్కువ దుఃఖించలేదనే చెప్పాలి. నాకంటె అభాగ్యులైన మరికొందరి వ్యక్తుల దుఃఖంలో పాలుపంచుకుని, ఒక అజ్ఞాత సుఖాన్ననుభవించాను నా కొద్దిపాటి జీవితంలో ఎన్నో ఘటనాలు గడిచాయి. కాని అనుకోకుండానే నా జీవితం త్వరగా ముగిసిపోతున్నందుకు నాంతోషిస్తున్నాను"

ఆమె అంతకంటకు నీరసంగా మాట్లాడుతూంది. పెదవులు కదిలించడానికే చాలా కష్టపడుతుంది

"మీ కే కిటం తప్పు చెబుతారని గోపి బాబా చెప్పాడు ఆ చెప్పబోయేదేమిటో నేను వినవచ్చునా?" అన్న దామె నీరసమైన నవ్వుతో

"తగవు విషయంలో నా అభిప్రాయమేమీ. అధికారుల అపరంతో నేనుకే వారి పనం బట్టి చేయడం ఏ నేంమె అన్నారు విరల్ బాబు

"అవును నేను వారా అంటే అనుకున్నాను"

మరి కొంతసేపయ్యాక ఆమె తడబడుతూ అన్నది—

"నేనింక చెప్పేదేమీలేదు. ఇదిగో తన్ రాగితాలను మీవద్ద వుంచండి వానిద్వారా నాకు మా అమ్మగారి పేరవున్న ఆస్తిలంతా సంక్రమిస్తుంది ఆమె చనిపోయేముందు, నాకీ ఆస్తి వ్రాయించి పోయింది. దీనిలో నుండి ఖర్చయిన అలయుపడిన వారికే చెల్లించి, మిగతా, ఆ పేద ప్రజల నిమిత్తం ఖర్చుచేయండి" అని ఎడమలోనుంచి తీసిన రాగితి మొటి అతని కిచ్చింది.

చూస్తూవుండగానే ఆమె పెదవులు మూసుకున్నాయి రెప్పలు వాలిపోయాయి. జమీందారు చైతన్యరహితమైన ఆమె కళ్లల్లోకి వెర్రిగా చూస్తున్నాడు అతని కళ్లనుండి అశ్రుధారలు ఆమె దేహంపై పడుతూనే వున్నాయి. కిటికీ చువ్వలలో నుండి దూసుకు వచ్చే ఎర్రనిపేడి కిరణాలు వాటిని అర్చివేస్తున్నాయి అతి నిశ్శబ్దంగావున్న ఆ ప్రాతః సమయాన్ని విరల్ బాబు ఒక దీర్ఘనిశ్వాసంతో భేదించాడు

హరిదాసి ★

రచన "శ్రీ"

తూర్పు పంజాబు ముఖ్యమంత్రి సచార్

పశ్చిమ పంజాబ్ ప్రధానితో చర్చలకు పయనం

కరాచీ, మార్చి 17—తూర్పు పంజాబు ముఖ్యమంత్రి భీమ్‌సేన్ సచార్ పశ్చిమ పంజాబు గవర్నర్ గుర్మానీని, ముఖ్యమంత్రి ఫిరోజ్‌ఖాన్‌నూన్‌ను కలుసుకొని, వారితో మాట్లాడ దానికై త్వరలోనే లాహోరు వస్తున్నాడు అయితే ఆయన ఏమి మాట్లాడ్డానికి వస్తున్నాడో మాత్రం తెలియలేదు (మ. వి)

అఖిలభారత కొండజాతుల మహాసభ

జగదల్‌పూరు, మార్చి 15—జగదల్‌పూరులో జరుగుతున్న తృతీయ అఖిలభారత కొండజాతుల మహాసభలో ఆంధ్రరాష్ట్రం నుంచి రాష్ట్రపతి ఏనాది సంఘంనుంచి శ్రీ తిరువీధుల సాంబయ్యగారు, రాష్ట్ర చెంచు సంఘంనుంచి శ్రీ కావూరి వెంకయ్య, మస్తానురావుగార్లు ప్రతినిధులుగా పాల్గొన్నారు. సభానంతరం ప్రతినిధులు బస్తరు జిల్లాలో కొండజాతి ప్రదేశాలుచూచి వారి పరిస్థితులు పరిశీలిస్తారు

(శేష పేజీ తరువాయి)

ప్రతి హావభావాన్నీ, అభినయాన్నీ ప్రేక్షకులు క్షుణ్ణంగా అవగాహన చేసుకుంటున్నారనేసంతృప్తితో, విశ్వాసంతో నృత్యం కొనసాగించుకుపోవడానికి సాధ్యమయేది. ఎందుచేతనంటే, అరోజుల్లో, అభినయ దర్పణంలో ప్రాసిందే గనుక ప్రమాణంగా స్వీకరించేటట్టయితే, సర్వవేదవిద్యా పారంగతులూ, రసగ్రహణపారీణులూ అయిన ప్రేక్షకులలోనాట్య స్థలాలు నిండి వుండేవి.

నేటి పరిణామదశలో మన నాట్యకళకు సర్వజనీనమైన సహకారం, ఆదరం సమకూడేటట్టు చూడాలి. శాస్త్రీయ సంప్రదాయాన్ని ప్రాతిపదికగా స్వీకరించి నవ్యరీతులను సృజిస్తూ, ఒక నూతన సమన్వయాన్నీ, పరిపూర్ణమైన ఆధ్యాత్మిక వైభవాన్నీ సాధించడానికి ఆదునికులు సర్వశక్తులా కృషి చేయాలి.

కాపతెసు

పదేళ్ల సంవత్సరాల పైగానుంచి పనిచేస్తూ, జోనసు చెలిస్తున్న ఒక ఇండియన్ కాంపౌజిట్ ఫిల్మా కంపెనీ జపితి శాఖకు (హెడ్ ఆఫీసు: బొంబాయి) దక్షిణ ఇండియాలో చీఫ్ ఏజంట్లుగా వ్యవహరించడానికి సుస్థాపితమైన గౌరవప్రదమగు ఫిరములు నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

వ్యాపారం గ్యారంటీచేసి ప్రతి సంవత్సరం ఇంతోధికంగా పెంచేవారినుండి మాత్రమే దరఖాస్తులు విచారించబడును.

ఏప్రిల్ నెలలో కంపెనీ మానేజరుచే దరఖాస్తుదారులు స్వయంగా ఇంటర్‌వ్యూ చేయబడుదురు.

వివరములకు . B. J., c/o G.P.O. Box No. 1614
BOMBAY-1.

DALMIA • DALMIA • DALMIA • DALMIA • DALMIA • DALMIA

రీన్‌ఫోర్డు సిమెంటు క